హనీబీఎపి

సంపుటి 3, సంచిక 6

మే - జూన్ 2015

# పల్లెసృజన

గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక

www.pallesrujana.org



## అవసరమే ఇన్నోవేటర్‌ను చేసింది






# పక్షి - గంట

## ప్రకృతి సమతుల్యతలో మన పాత్ర ఏమిటి?



ఓ కట్టెలు కొట్టే వ్యక్తి పొయ్యిలోకి కట్టెలు కొట్టుకోవడానికి కొండగుట్టలపైకి వెళ్ళాడు. అక్కడతను రెండు పక్షులు ఒక పొద దగ్గర కంగారుగా రెక్కలు కొట్టుకుంటూ అరవటం గమనించి, అక్కడికెళ్ళి చూడగా, అక్కడో పాము పక్షుల గూటిలోవున్న గుడ్లని తినే ప్రయత్నంలో వుంది. ఇతను వెంటనే ఓ కట్టెను తీసుకొని పామును చంపేశాడు.

ఇది జరిగిన చాలా సంవత్సరాల తర్వాత అతనొక ప్రయాణంమీద వుండగా రాత్రిపూట తోవతప్పి తిరిగి, తిరిగి అతనొక ఇంటిదగ్గరకు వచ్చాడు. అతను తలుపు తట్టగా ఒక అందమైన యువతి అతన్ని లోపలికి తీసుకెళ్ళి చక్కటి భోజనం పెట్టింది. భోజనం చేసిన తర్వాత అతను ఆమెతో "నువ్వు ఒంటరిగా ఇక్కడుంటున్నావా? నీ కుటుంబ సభ్యులకై ఎదురు చూస్తున్నావా?" అని అడిగాడు. ఆమె అతనివద్దకొచ్చి "పది సంవత్సరాల క్రితం నువ్వొక పాముని కట్టెతో కొట్టి చంపావు గుర్తుందా, ఆ పాముని నేనే. నా శత్రువైన నీకోసమే ఇంతకాలం వేచివున్నాను. ఇప్పుడు నాకు ప్రతీకారం తీర్చుకునే అవకాశం వచ్చింది, నిన్ను నేను మింగేస్తాను" అన్నది. దానికతడు భయపడి పణికిపోతూ "ఇందులో నా తప్పేం లేదు, నువ్వు ఆ పక్షి గుడ్లను తినేస్తూ వుంటే నేను కట్టెతో కొట్టాను. ఆ క్షణం నిన్ను చంపాలన్న ఆలోచన కూడా నాకు లేదు. అది ప్రమాద వశాత్తు జరిగిపోయిన సంఘటన. నేను చేసిన పనికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పుకుంటున్నాను, నన్ను కరుణించి చంపకుండా వదిలెయ్" అన్నాడు. ఆ యువతి ఒక్కక్షణం ఆలోచించి, "సరే నేను నిన్ను చంపకుండా వదిలేయాలంటే ఒక్కటే మార్గం వుంది. ఆ కొండపైన ఒక పాడుబడిన ఆలయం వుంది. దానికి ఒక పెద్ద గంట వేలాడి వుంటుంది. నువ్వు ఇక్కడ కూర్చొని అక్కడి గంట మ్రోగించగలిగితే నిన్ను తప్పకుండా వదిలేస్తాను, నువ్వీపని చెయ్యగలవా" అంది. కట్టెలు కొట్టేవాడు ఆశ్చర్యపడి "నేను ఇక్కడ కూర్చొని కొండపైన గుళ్ళోవున్న గంటను ఎలా మ్రోగించగలను? ఇది సాధ్యంకాని పని" అన్నాడు. "నువ్వీపని చెయ్యలేవా? అయితే తక్షణమే నువ్వు చనిపోవలసి వుంటుంది" అని ఆమె ఒక పెద్ద పాముగా మారిపోయి అతన్ని మింగేయటానికి ముందుకు రాసాగింది. ఆశ్చర్యంగా కొండమీదున్న గుళ్ళోని గంట ఆ రాత్రి సమయంలో స్పష్టంగా మ్రోగటం వినిపించింది.

ఏం జరిగింది? పాము కట్టెలు కొట్టేవాన్ని చంపేసిందా? గంటను ఎవరు కొట్టారు? ఇలాంటి ప్రశ్నలు అనేకం పుట్టుకొస్తాయి. అందులో మనకు కావలసిన ముఖ్యమైన కొన్ని అంశాలున్నాయి. ఒక వేటగాడు తన బ్రతుకుతెరువుకై శ్రమిస్తుంటే అందులో మన పాత్రని ఎలా నిర్వచిస్తాము. ప్రకృతి సమతుల్యతను పాటించటంలో మానవుడు తన పాత్రను మర్చిపోవటం సమంజసమేనా? మానవుని పాత్ర ప్రకృతిపై ప్రభావం చూపుతోందా?

ఇది కొరియా దేశపు జానపద కథ.

– హనీబీ 8 (4) – 1997

సంపుటి-3 సంచిక - 6
పల్లెసృజన
మే - జూన్ 2015

## ఈ సంచికలో...


- అవసరమే ఇన్నోవేటర్‌ను చేసింది - 3
- జీవ వైవిధ్యం అంతర్గతం చేసుకున్న యువకుడు విత్తనాల రమేష్ - 6
- 'పేటెంట్ హక్కు' వివరాలు - లాభాలు - 9
- భయంకర హుధ్‌హుధ్ తుఫాన్‌ను ఎదుర్కొని నిలిచిన అల్లూరి విజయ సహజ వ్యవసాయం - 10
- దిక్సూచి అమర్చిన హెల్మెట్ - 15
- రైతన్నకు బాసటగా రైతుల ఇన్నోవేషన్లు - 16
- విద్యుత్ లైన్‌మెన్‌ల ప్రాణాలను కాపాడే సాధనం - 18
- మొక్కజొన్న కంకులు సులువుగా కాల్చే మదేశ్వరన్ పరికరం - 22
- జ్ఞానయజ్ఞ ఫలితాల్లో మీ గ్రామ సభ్యత్వం కొనసాగించండి - 24
- మార్కెట్‌లోకి విడుదలైన 'శ్రీశైలం' మొదటి మెట్టు ఎక్కిన 'పల్లెసృజన' - 29
- వృక్షార్వేద సంగ్రహం - పుస్తక సమీక్ష - 31
- స్పందన - 32


కవర్ లోపలి పేజీల్లో ....
హనీబీ కథ
'రైతులకోసం రైతుల ఇన్నోవేషన్లు' వ్యవసాయ పనిముట్లు

**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
బ్రిగేడియర్
పోగుల గణేశం (రిటైర్డ్)

సంపాదకులు :
జమ్ములమడక శశిమోహన్

ఉప సంపాదకులు :
పల్లె వీర రాఘవ రెడ్డి

సలహాదారులు :
డా. కె.ఎల్. రావు
ప్రొ. అనిల్ గుప్త
డా. గీర్వాణి
శ్రీ పి. చంద్రకాంత్ శర్మ
జాగర్లమూడి దుర్గాప్రసాద్
శ్రీమతి అరుణ గణేశం
శ్రీ జమ్ములమడక శ్రీకర్

కార్టూన్లు :
వెంకట్

ఎడిటోరియల్ అడ్రస్ :
పల్లెసృజన, 102,
వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్.
పిన్- 500 094.
ఫోన్ :
040-27111959
98660 01678

E-mail :
editor@pallesrujana.org
www.pallesrujana.org

డి.టి.పి. & డిజైనింగ్ :
నరేంద్ర గ్రాఫిక్స్, హైదరాబాద్.
040- 40029002
81257 99904
E-mail :
narendragrafixhyd@gmail.com

## HoneyBee Regional Collaborators & Publications

**Honey Bee C/o Prof. Anil Gupta**
Indian Institute of Management
Vastrapur, Ahmedabad - 380 015.
Gujarat, India. Ph.: 91-79-26324927, Fax : 91-79-26307341
E-mail : honeybee@sristi.org. http://www.sristi.org

**Aama Akha Pakha (Oriya)**
**Dr. Balaram Sahu,**
3R BP 5/2, BP Colony, Unit-8,
Bhubaneswar-751 012.Orissa.
E-mail : balaram_sahu@hotmail.com

**Hittalagida (Kannada)**
**Dr. T.N. Prakash**
Department of Agricultural Economics,
University of Agricultural Economics,
GKVK, Bangalore-560 065.
E-mail : prakashtnk@yahoo.com

**Num Vali Velanmai (Tamil)**
**P. Vivekanandan,**
SEVA, 45, T.P.M.Nagar,
Virattipathu, Madurai - 625 010.
Tamil Nadu, India.
Phone: 0452 - 238 09 43(O), 0452- 238 36 19 ®
e-mail: vivekseva@gmail.com

**Loksarvani (Gujarati) and**
**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P.O. Box No. 1550.
Ambawadi, Ahmedabad - 380 015.
E-mail : loksarvani@sristi.org
sujhbujh@sristi.org

**Ini Karshakan Samsarikkatte**
**(Malayalam)**
**James T J,**
Peemade Development Society,
Peermade, Idukki-685 531, Kerala.
E-mail : pedes@md2.vsnl.net.in

Printed & Published by **Brig. Pogula Ganesham,** Owner and Printed at **M/s Narendra Graphics,** 1-5-1055/2/14, Flat No. 102, B. Block, Silver Springs Residency, Saibaba Nagar, Old Alwal, Secunderabad - 500 010. Ph.: 81257 99904 and Published at 102, Vayupuri, Sainikpuri Post, Secunderabad-500 094, A.P. Ph.: 040-27118555, Mobile : 098660 01678. Editor Sri J. Sesimohan.

Vol-3, Issue - 6 PALLE SRUJANA May-June 2015

# మనది అన్న ఆర్థిక విధానం ఏది?

భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. ఎన్నో వనరులు, నదులు, మంచి వర్షపాతం, మంచు కొండలు, తగినంత సూర్యరశ్మి, ఆరు ఋతువులు, అడవులు, జంతువులు, పశువులు, పక్షులు, పురుగులు.... ఇవన్నీ పుష్కలంగా వున్న దేశం మనది. కొన్ని వేల సంవత్సరాలుగా ఈ ప్రకృతి వైవిధ్యాన్ని సరిగా ఉపయోగించుకుని మన పూర్వీకులు సంతృప్తిగా, సంతోషంగా జీవించారు. దీనికి తార్కాణం మనమే. వారు అలా సవ్యంగా, ప్రకృతితో సమన్వయమై జీవించకుంటే మనమెలా జన్మించేవాళ్ళం. ఆ కాలంలో బ్యాంకింగ్ వ్యవస్థ ఇప్పటిలా ఉండేది కాదన్న విషయం అందరికీ తెలుసు. అయినా వ్యాపారాలు సాగించారు, విదేశాలకు ఎగుమతులు చేశారు, దిగుమతులూ చేసుకున్నారు, అభివృద్ధిని కొనసాగించారు. మణులు, వజ్రాలు భూమిలోనుండి తీశారు. ఖనిజాలను తవ్వారు, వ్యవసాయం చేశారు, ప్రకృతిని కాపాడుకున్నారు, సమాజాన్ని నిలుపుకున్నారు, భావి తరాలకు దేశ ప్రకృతి సంపదను పదిలంగా అందజేశారు.

గత వందేళ్ళుగా అభివృద్ధి పేరుతో ఆర్థిక వ్యవస్థ అనూహ్యంగా విస్తరించి ప్రతి పౌరుని జీవితంలో ఒక భాగమైంది. డబ్బుచుట్టూ జీవితం బొంగరంలా తిరుగుతోంది. చిన్నవారు, పెద్దవారు, చదువుకున్నవాళ్ళు, చదువు లేనివాళ్ళు, బీదవాళ్ళు, ధనవంతులు.... ఒక్కరేమిటి అందరూ డబ్బువెనక, డబ్బుకోసం పరుగెత్తడం మనం రోజూ చూస్తున్నాం. ఈ ఆర్థిక ఆధారిత అభివృద్ధి మనకు సంప్రదాయంగా వచ్చింది కాదు. పశ్చిమ దేశాలనుండి దీన్ని మనం దిగుమతి చేసుకున్నాం. మన వ్యవస్థకు, వైవిధ్యానికి అది ఉపయోగపడుతుందా? అన్న విషయాన్ని కూలంకషంగా పరిశీలించకుండా, పాశ్చాత్య అభివృద్ధి పథకాలను, ఆర్థిక సూత్రాలను ఉన్నదున్నట్లుగా అమలు చేయటం ప్రారంభించాం. దీని ఫలితమే మనం ఈనాడు అనుభవిస్తున్న అవకతవక ఆర్థిక స్థితి, అర్థం కాని అభివృద్ధి.

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనదేశంలో 80 శాతం మంది గ్రామాల్లో ఉండేవారు, ప్రధానంగా వ్యవసాయ ఆధారిత జీవనం గడిపేవారు. రైతులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, గ్రామాల్లోని కులవృత్తులు చేసుకునే వారందరూ దేశానికి బలం. ప్రకృతినుండి మానవాళికి కావలసిన అవసరాలను అందించే 'నైపుణ్యత' వారిలో పుష్కలంగా ఉంది. అయితే వారికి పారిశ్రామిక వ్యవస్థ గురించి తెలియదు. పారిశ్రామిక వ్యవస్థ అభివృద్ధి ప్రధానంగా టెక్నాలజీ మరియు ఆర్థిక వ్యవస్థ వల్ల వస్తుంది. ప్రకృతి ఆధారంగా జరిగే జీవన వృత్తులలో టెక్నాలజీ ఉపయోగం సబబే కాని, ఆర్థిక వ్యవస్థ ప్రమేయం అంతగా అవసరం లేదు. పెట్టుబడులు లేని వ్యవసాయం చెయ్యాలి. రైతు స్వయంకృషిపై ఎక్కువగా, ఇతరులపై అతి తక్కువగా ఆధారపడాలి. 'దారిద్ర్యానికి ప్రధాన కారణం మితిమీరిన పెట్టుబడులు' అన్న విషయం అందరికీ తెలిసిందే. అయినా మనకు అనువు కాని, దిగుమతి చేసుకున్న ఆర్థిక వ్యవస్థనే అమలు చేస్తున్నాం. రైతులకు అవగాహన లేని అలవాట్లను వారిపై రుద్దుతున్నాం. సాంప్రదాయబద్ధం కాని కొత్తరకం జీవన శైలిని రైతులు, గ్రామస్తులు అవగాహన చేసుకోవటం, అవలభించటం అంత సులభమేమీ కాదు, అసాధ్యం కూడా. కాని వారికి వేరే ప్రత్యామ్నాయం లేదు. అర్థం కాక, చేయలేక, అవగాహన లేక కొట్టుమిట్టాడుతున్నారు. వారిని ఉద్ధరించే పేరుతో రాజకీయ నాయకులు డబ్బును ఉచితంగా పంచుతున్నారు. ఉచితంగా వచ్చే డబ్బు అవగాహనను పెంచదు. అది వారికి తోడ్పడకపోగా, వారి ఆశను పెంచి, సోమరితనాన్ని ప్రోత్సహిస్తూ, దురలవాట్లపాలు చేస్తోంది. మనకు సరిపడని ఆర్థిక వ్యవస్థను, మనదేశవాసులపై మనం ఎందుకు బలవంతంగా రుద్దుతున్నాం? ఎందుకు వారిని కష్ట, నష్టాల్లోకి లాగుతున్నాం? ఎక్కడో డాలరు విలువ పడిపోతే ఇక్కడ రైతులకు కష్టాలెందుకొస్తాయి? షేర్ మార్కెట్ తలక్రిందులైతే రైతన్నపై భారం ఎందుకు పడుతుంది? క్రూడ్ అయిల్ ధర పెరిగితే గ్రామస్తులపై వాటి ప్రభావం ఎందుకు పడాలి? తనకు సంబంధం లేని విషయాలవల్ల గ్రామీణుడికి ఎప్పుడూ నష్టాన్ని కలిగించే ఈ రకం ఆర్థిక వ్యవస్థ, దానిచుట్టూ అల్లిన అభివృద్ధి పథకాలు మనకు సరియైనవే అంటారా?

67 సంవత్సరాల అభివృద్ధి ప్రయోగాలు స్వతంత్ర భారతంలో జరిగాయి. సింహావలోకనం చేస్తే సంతృప్తికరంగా లేదు. ధనవంతులు మరింత సంపాదించుకుంటే, పేదలు మరింత ఆర్థికంగా దిగజారుతున్నారు. అక్షరాస్యత పెరిగినా, విలువలు పెరగలేదు. చదువుకున్నవారే అవినీతి, అత్యాశ, పదవీ వ్యామోహాలతో సమాజాన్ని కుళ్ళిపోయేలా చేస్తున్నారు. బలహీనులైన గ్రామస్తులకు సహాయం చేయడం లేదు సరికదా, వారిని పీల్చి పిప్పిచేస్తున్నారు. పారిశ్రామికవేత్తలు, సైంటిస్టులు, ప్రభుత్వ ప్రతినిధులు వీరిని తమ స్వార్థానికి వాడుకుంటున్నారు. బలవంతులు బలహీనులను కష్టపెట్టే సమాజంగా మారుతోంది. ఆరు దశాబ్దాలుగా ఈ పాశ్చాత్య అభివృద్ధి పథకాలతో, ఆర్థిక విధానాలతో చేసిన ప్రయోగాలు చాలు. మరింత నష్టాన్ని ఈ దేశ ప్రజలు భరించే స్థితిలో లేరు.

ఎప్పుడూ ఉన్న అభివృద్ధి పథకాలకే మార్పులు, చేర్పులు చేస్తూ గడిపితే పరిస్థితుల్లో ప్రధాన మార్పులు రావు. మౌలిక మార్పులకై ప్రయత్నించాలి. మనదేశానికి, మన వైవిధ్యానికి, మన సంస్కృతికి, మన సాంప్రదాయ పద్ధతులకు, అనుగుణ్యంగా మనకంటూ ఒక నూతన అభివృద్ధి పథకం, ఆర్థిక వ్యవస్థను రూపొందించాలి. అది సులువుగా వుండాలి, పారదర్శకత, సమానత్వం, ప్రకృతి సంరక్షణలు ప్రాధాన్యంగా ఉండేలా దానిని భారతీయ ఆర్థిక మేధావులు, అభివృద్ధి విశేషజ్ఞులు తయారు చేసి, అమలు పరచాలి. ఈ సవరణలు చేసి 'వినూత్న స్వదేశీ ఎకనామిక్ పాలసీ' ద్వారా ప్రపంచానికి ఒక నూతన అభివృద్ధి మార్గాన్ని చూపించాలి.



21వ శతాబ్దంలో ఒక కొత్త తరం భారతదేశ దశను మార్చాలనుకుంటే మూసలో పోసినట్లుగా కాక, ఇన్నోవేటివ్‌గా భారతదేశ శాంతికి, అభివృద్ధికి, సమస్త ప్రజానీకానికి, సమృద్ధికి అనుగుణ్యమైన ఆర్థిక, అభివృద్ధి పథకాలను అమలు చేయాలి. మనకా శక్తి వుంది. కేవలం ఆలోచనా పద్ధతిని మార్చుకుంటే చాలు.

పుష్కల, సుస్థిర, సమానత్వ భారతదేశం నిర్మించడానికై గ్రామస్తులను, రైతులను అభివృద్ధిలో భాగంగా చేయడానికై అందరూ ముందుకు వస్తారని, ఈ ఆలోచనా విధానాన్ని సమర్థిస్తారని ఆశిస్తూ....

భవదీయ

బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం

# అరటి తోటలో మోటార్ సైకిల్‌తో సేద్యం

## చిక్కంటి నాగరాజును

# అవసరమే ఇన్నోవేటర్‌ను చేసింది



'పల్లెసృజన' వాలంటీర్ 'నవాంత్', కర్నూలు

కర్నూలు జిల్లా చాగలమర్రి మండలంలోని గొడిగనూరు గ్రామానికి చెందిన కురువ నాగన్న, రామలక్షమ్మ దంపతుల కుమారుడు చిక్కంటి నాగరాజు 10 ఎకరాల పొలంలో వ్యవసాయం చేసుకుంటున్న యువ రైతు. భార్య లక్ష్మీదేవి, కొడుకు శివతేజ (8వ తరగతి), కూతురు రజిత (5వ తరగతి)లతో కూడిన చింతలేని చిన్న కుటుంబం నాగరాజుది. తనకున్న పొలంలోని 4 ఎకరాల్లో అరటి సాగు చేస్తున్నాడు. అరటిచెట్లు కొద్దిగా పెద్దవైన తర్వాత అందులో గడ్డి మొలవకుండా అంతర సేద్యం చేయాలంటే ట్రాక్టరుతో దున్నడం సాధ్యం కాదు. ఎద్దులతో సేద్యం చేయటం వల్ల అప్పుడప్పుడే ఎదుగుతున్న అరటి చెట్లు ఎద్దుల కాడిమానుకి తగిలి కొన్ని, ఎద్దులు తొక్కటం వల్ల కొన్నిచెట్లు దెబ్బతినే అవకాశం చాలా ఎక్కువ. సమస్య ఎదురుగా పెట్టుకొని దాని గురించే మదనపడే రకం కాదు నాగరాజు. దీనికి పరిష్కారం కనుగొనాలని ఆలోచించాడు నాగరాజు.

తన మోటార్ సైకిల్‌తోనే వ్యవసాయం చేస్తే ఎలా వుంటుంది అని ఆలోచించాడు. తోచిందే తడవుగా మోటార్ సైకిల్‌కు అనువుగా అమరేట్లు మూడు పలుగులతో ఒక గొర్రును తయారు చేయించాడు. అది తయారు చేసేటపుడు నీ మోటార్ సైకిల్‌కు అమర్చి సేద్యం చేస్తే, ఒకే గేర్‌లో బైక్ నడపాల్సి వుంటుంది. దీనివల్ల ఇంజన్ దెబ్బతింటుందేమో ఒకసారి ఆలోచించమని గొర్రు తయారు చేసే మెకానిక్ అన్నాడు. అయినా సరే చూద్దాం అని ధైర్యంగా తయారు చేయించాడు. అయితే మామూలుగా ఎద్దులతో నడిపే గొర్రుకన్నా కొంచెం బరువు తక్కువగా వుండేటట్లు జాగ్రత్త తీసుకున్నాడు. ఎద్దులతో సేద్యం చేసేటపుడు వాటిని నడిపే







మనిషి పట్టుకునేలాంటి 'మేడితోక'ను కూడా దీనికి అమర్చాడు.

గొర్రుతో పొలం దున్నటం అయిపోయిన తర్వాత గడ్డి పూర్తిగా నశించేందుకు 'గుంటక'తో పాపనం చేయటం తప్పనిసరి. కాబట్టి ఇదే పరికరానికే పలుగును మార్చి గుంటక పలుగును అమర్చుకుని 'పాపనం' కూడా చేసుకునేలా పరికరాన్ని తయారు చేయించాడు నాగరాజు.

అవసరం మనిషిని ఆలోచింపజేస్తుంది. పరిష్కారం కనుగొనేందుకు ఆలోచనలు ఉసిగొల్పుతాయి. అలాగే నాగరాజు అవసరం కూడా ఇతన్ని ఓ ఇన్నోవేటర్‌గా మార్చింది. తాను తయారు చేసిన పరికరంతో అతి తక్కువ ఖర్చుతో స్వంతంగా సేద్యం చేసుకుంటూ గ్రామంలో నూతన వ్యవసాయ పోకడలకు నాంది పలికాడు.

ఇప్పుడు తాను తయారు చేసిన పరికరంతోనే తన తోటలో అరటి చెట్లకు ఎలాంటి హాని జరగకుండా సేద్యం చేసుకుంటున్నాడు. తాను మోటార్ సైకిల్ తనడుపుతూ వుంటే, తన భార్య లేదా మరో మనిషి వెనక మేడితోక పట్టుకుంటే చాలు తోటలో అంతర సేద్యం సునాయాసంగా చేసుకుంటున్నాడు. మామూలుగా ఎద్దులతో ఈ తోటలో సేద్యం చేయించాలంటే దాదాపు వెయ్యి రూపాయలు ఖర్చయ్యేది. ఇప్పుడు నా మోటార్ సైకిల్‌తోనే సేద్యం చేసుకుంటున్నాను కాబట్టి నేను, నా భార్య, వంద రూపాయల పెట్రోలుతో అరటి తోటనంతా సేద్యం చేసుకుంటున్నాను అని గర్వం వ్యక్తం చేస్తూ దీనితో సేద్యం చేయటం కూడా చాలా సులువుగా వుందని అంటున్నాడు నాగరాజు.





దీన్ని తయారు చేయటానికి నాగరాజుకు ఖర్చయింది కేవలం రూ. 1,600లు మాత్రమే. తయారు చేసేటపుడు మాత్రం చాలామంది చాలా రకాలుగా నిరుత్సాహ పరిచారు. ఊరివాళ్ళ మాటలు విని భయపడి తన భార్య కూడా "ఎందుకు నీకీ సాహసం, ఊరివాళ్ళంతా పని చేయదు అంటుంటే నీవు మాత్రం డబ్బులు తగలేసి దీన్ని తయారు చేస్తున్నావు" అన్నది. తన మనసులో మాత్రం ఇది తప్పకుండా విజయవంతంగా పని చేస్తుందని అనుకుని ముందుకు సాగాడు నాగరాజు. తన భార్యకు మాత్రం ఇది తప్పకుండా పని చేస్తుంది, నీవేమీ చింతించాల్సిన అవసరం లేదని నచ్చజెప్పాడు. ఊర్లోవాళ్ళు ఎందుకురా సామీ ఇంత కష్టపడి, నష్టపడి దీన్ని తయారు చేయడం, ఇది పనిచేస్తుందా? అన్నపుడు వారితో "నా మనసుకు మాత్రం ఇది తప్పకుండా పనిచేస్తుందన్న నమ్మకముంది. ఇప్పుడు మీకు చెప్పినా అర్థం కాదు, చేసి చూపిస్తాను చూడండి అని చెప్పి తాను అనుకున్న విధంగా తయారు చెయ్యటంతో పాటు సాధనం విజయం కూడా సాధించి, అదే గ్రామస్తుల చేత శభాష్ అనిపించుకున్నాడు.

చిన్న, సన్నకారు రైతులు మరియు పండ్లతోటల యజమానులు ఇలాంటి పరికరాన్ని తయారు చేసుకుంటే వ్యవసాయ ఖర్చులను ఎంతో ఆదా చేయవచ్చు అంటున్నాడు నాగరాజు. దీనివల్ల పండ్ల తోటల్లో చెట్లకు ఎలాంటి హాని జరగదు. పెట్రోలు ఖర్చు కూడా చాలా స్వల్పంగానే వుంటుంది. కొద్దిగా ఓర్పు వున్నవారు ఇలాంటి పరికరం తయారు చేసుకుంటే, వ్యవసాయానికి ఎద్దులు, ట్రాక్టర్లు పెట్టలేనివారికి, వాటి కిరాయికన్నా చాలా తక్కువ ఖర్చుతో, సులభంగా సేద్యం చేసుకువచ్చు అంటాడు.

ఈ వ్యవసాయ పరికరాన్ని తయారు చేసేటప్పుడు ఎవ్వరినీ సలహా అడగలేదు, ఎవ్వరి సహాయం తీసుకోకుండా కేవలం తన ఆలోచన ప్రకారం ఒక వెల్డింగ్ షాపువద్దకెళ్ళి తనకు తోచిన విధంగా తయారు చేయించి, సాధనం విజయవంతం చేసిన నాగరాజు సన్న, చిన్నకారు రైతులకు అదర్శప్రాయుడైన రైతు అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇతర రైతులు కూడా నాగరాజును ఆదర్శంగా తీసుకుని 'ఎవరో వస్తారు ఏమో చేస్తారు' అని అనుకోకుండా తమ అవసరాలకు తగ్గట్టుగా తామే ఆలోచించి వ్యవసాయ పనిముట్లను తయారు చేసుకుంటే, వ్యవసాయ ఖర్చులను తగ్గించటంతో పాటు, వ్యవసాయాన్ని సులభతరం చేసుకున్న వాళ్ళు కూడా అవుతారు.

ఈ పరికరాన్ని వెలుగులోకి తెచ్చిన 'పల్లెసృజన' వాలంటీర్, కర్నూలు వాసి 'నవంత్'కు ధన్యవాదాలు. నాగరాజు చేసిన ఈ పరికరాన్ని వచ్చే జాతీయ స్థాయి గుర్తింపుకు ఎంపిక చేయటంతో పాటు, దీని అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ, సహకారాలను పల్లెసృజన అందిస్తుంది.

**ఇన్నోవేటర్ చిరునామా: చిక్కంటి నాగరాజు, ఇంటి నెం. 103, గొడిగనూరు గ్రామం, చాగలమర్రి మండలం, కర్నూలు జిల్లా. ఆం.ప్ర.-518553. ఫోన్ : 94919 46401.**





# జీవ వైవిధ్యాన్ని అంతర్గతం చేసుకున్న యువకుడు

# విత్తనాల రమేష్



కొందరు వ్యక్తులు తాము చేసే పనులు అత్యంత ప్రజాదరణ పొందితే ఆ పని తాలూకు పేరే 'ఇంటిపేరు' గా మార్చుకున్న మహోన్నత వ్యక్తులు ఎందరో ఉన్నారన్న విషయం పాఠకులకు విదితమే. ఉదా. : 'ఈలపాట' రఘురామయ్య, 'షావుకారు' జానకి, 'సిరివెన్నెల' సీతారామ శాస్త్రి .... ఇలా చెప్పుకుంటూ పోతే చాలా పేర్లే ఉన్నాయి. పైన చెప్పిన పేర్లను గురించి తెలుసుకుంటే... ఈల పాటలతో ప్రసిద్ధి చెందిన రఘురామయ్య గారికి అతను పాడిన ఈల పాటలు ప్రాముఖ్యం పొందడంతో అదే అతడి ఇంటిపేరుగా మారిపోయింది. 'షావుకారు' అనే చిత్రం ద్వారా చిత్ర రంగానికి పరిచయమైన జానకి గారి ఆ చిత్రమే ఇంటిపేరుగా మారిపోయింది. సీతారామ శాస్త్రి అనే ఓ సినీ గేయ రచయిత తన మొట్టమొదటి చిత్రం 'సిరివెన్నెల'కు వ్రాసిన గీతాలు అత్యంత ప్రజాదరణ పొందడంతో అతని పేరుకు ముందు ఇంటిపేరులా 'సిరివెన్నెల' చేరిపోయింది. ఇలాంటి కోవకి చెందిన చిరంజీవి మహబూబ్‌నగర్ జిల్లా, తాడూరు మండలం లోని 'గుంత కోడూరు' గ్రామానికి చెందిన 18 సంవత్సరాల "బండారి రమేష్" కు 'విత్తనాల' రమేష్ అని 'విత్తనాల' ఇంటిపేరుగా మారిపోయింది. చిరు ప్రాయంలోనే తన ప్రవృత్తి ద్వారా తన ఇంటిపేరు మార్చుకున్నాడంటే రమేష్ చేసిన కృషి గురించి తెలిసిపోతుంది.

ఇటీవల ప్రభుత్వాలు 'జీవ వైవిధ్యం' (బయో డైవర్సిటీ) పేరుతో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఏమి సాధించాయి అనటానికి మావద్ద లెక్కలు లేవుగాని ఒక్కటి మాత్రం నిజం. 'విత్తనాల రమేష్'ను సృష్టించుకోగలిగాయి అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తాను ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రోజుల్లో హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సు రమేష్‌ను ఈ ప్రవృత్తివైపు పయనింపజేసింది. ఎందుకంటే అతన్ని ఆ సదస్సులోనికి ఎవ్వరూ రానివ్వలేదు. టీవీల్లో, దినపత్రికల్లో వచ్చిన జీవవైవిధ్య కథనాలు అతని హృదయాన్ని కదిలించాయి. ప్రస్తుతం ప్రకృతిలో అంతరించిపోతున్న మొక్కలను కాపాడటంలో తనవంతు పాత్ర ఏమిటా అని ఆలోచించి.... తనకు కనిపిస్తున్న కొన్ని వృక్షాలు, మొక్కల జాతులు కూడా భవిష్యత్తులో కనుమరుగు అవుతాయేమో ననుకుని అనుకున్నదే తడవుగా వాటి విత్తనాలను సేకరించడం మొదలు పెట్టి ఇప్పటికి దాదాపు 300 రకాలకు

పైగా విత్తనాలు సేకరించి భద్రపరిచాడు!. ఈ విత్తనాలను సేకరించిడమే కాదు, వాటి పేర్లు, శాస్త్రీయ నామాలతో సహా వ్రాసి గ్రంథస్థం చేసిన ఇతని కృషి అనిర్వచనీయమైనది.

అంతరించి పోతున్న మొక్కల విత్తనాలను పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో అందుబాటులో వున్న విత్తనాలు సేకరించి భద్రపరుస్తున్నాడు. ఇతనిది వ్యవసాయ కుటుంబం కావటం వల్ల సెలవు రోజుల్లో, ఖాళీ సమయాల్లో పొలానికి వెళ్ళేటపుడు, వచ్చేటపుడు తనకు కనిపించే ఏలాంటి కొత్త మొక్క అయినా, వృక్షమైనా సరే దాని విత్తనాలను సేకరించడం, గ్రామస్తుల ద్వారా వాటి వాడుక పేర్లను తెలుసుకొని ఆ విత్తనాలను భద్రపరుస్తాడు. ఒకవేళ కొన్ని మొక్కల పేర్లు తనకు తెలియక పోతే వాటి ఆకులతో సహా సేకరించి తన గురువుగారైన బాటనీ లెక్చరర్ రాజేందర్ రెడ్డి గారిని సంప్రదించి, వాటి పేర్లను, శాస్త్రీయ నామాలను కనుగొని గ్రంథంస్థం చేసాడు.

ఇలా చేస్తున్న సమయాల్లో ఎన్నోసార్లు ఆయా మొక్కల్లో దాగున్న విష కీటకాల బారిన కూడా పడటం



జరిగింది. ఈ విషయాలను తల్లిదండ్రులకు చెబితే వారు మందలిస్తారేమోనని వారికీ విషయాన్ని కూడా చెప్పేవాడు కాదు.

**విత్తనాల రమేష్ సేకరించి వాటిలో కొన్ని......**

రమేష్ సేకరించిన విత్తనాల్లో ధాన్యాలు, పశుగ్రాసాలు, కూరగాయలు, పండ్లు, కలప మొక్కలు, ఔషధ మొక్కలు, వృక్ష జాతులకు చెందినవి అనేకం ఉన్నాయి. అరుదుగా లభించే అడవి వడ్లు (మొండి వడ్లు), అడవి ఆముదాలు, తెల్ల గురివింద, తెల్ల వాజ్యం, సిల్లగింజలు,

## సామాజిక, పౌర బాధ్యత!

చాలా కుటుంబాల్లో కుటుంబ పెద్ద ఏదైనా పనిమీద ఫలానా చోటికి వెళ్తున్నాను అని టాక్సీ మాట్లాడుకుంటుంటే, అక్కడికి ట్యాక్సీ ఎందుకండీ, బస్సులో వెళ్తే సరిపోదా అంటారు. దానికి ఇదీ ఒక 'సాంఘిక బాధ్యత' అంటారు విశాఖ పట్టణానికి చెందిన ఒక విశ్రాంత అధికారి వై.వి.యస్.ఆర్. మూర్తి గారు. దానికాయన ఇచ్చిన వివరణ ఎంత సబబుగా వుందో చూడండి.... "నా వయస్సు 80 సంవత్సరాలు, నాకు నలుగురు కుమారులు ఒకడు ఢిల్లీలో, ఒకరు పూనాలో, ఒకరు ముంబాయిలో, మరొకరు మద్రాసులో వున్నారు. నేను బస్సులో వెళ్తూ బస్సు ఎక్కేటపుడో, దిగేటపుడో కింద పడ్డాననుకోండి అప్పుడు ఆస్పత్రి ఖర్చు, నా కుమారులు, వారి సంసారాలతో నన్ను చూడటానికి వచ్చే ఖర్చులు, వాళ్ళు పని చేసే కార్యాలయాల్లో నిలిచిపోయే పని, తద్వారా దేశానికి ఏదో కొంత మేలు జరిగే అవకాశం అన్నీ పోతాయి. పైగా బంధువర్గం కూడా ఆస్పత్రిలో వున్నానంటే నన్ను చూడటానికి వచ్చి వెళ్ళే వారి ఖర్చు..... ఇలాంటివన్నీ లెక్కేస్తే కొన్ని లక్షలవుతుంది. దానికన్నా నేను రూ. 300/-లు ఖర్చు పెట్టి టాక్సీలో వెళ్ళటమే మంచిది కదా" అన్నారు.



ఇది పౌరుడి సామాజిక బాధ్యత! ఆలోచించండి!! మూర్తిగారిలా అందరూ ఆలోచిస్తే సమాజంలో మానసిక వత్తిడి చాలావరకు తగ్గిపోతుంది!!!



సవిడి పత్తి, తెల్లగంథం, ఆరే, సిరంజి విత్తనాలు..... లాంటి ఎన్నో రకాల ఆయుర్వేద ఔషధాలకు సంబంధించినవి కూడా ఉన్నాయి.

రమేష్‌ది అతి సాధారణ రైతు కుటుంబం. తన ఆర్థిక స్థోమత దృష్ట్యా చిన్నప్పటినుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతూ వున్నాడు. తాడూరు పాఠశాలలో 10వ తరగతి 9.3 గ్రేడ్ పాయింట్లతో ఉత్తీర్ణత సాధించాడు. ఇంటర్ బైపీసీలో 876 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచాడు. ప్రస్తుతం కల్వకుర్తిలోని వై.ఆర్.ఎం. కళాశాలలో బి.ఎస్సీ చదువుతున్నాడు. తన చదువును ఉన్నతంగా కొనసాగిస్తూనే జీవ వైవిద్యానికి తనవంతు కృషిని చేస్తున్నాడు. తన ఈ ప్రవృత్తిని గురించి రమేష్‌ను అడగగా "ప్రస్తుతం గ్రామాల్లోని వ్యక్తులే కొన్ని ఔషధ మొక్కల పేర్లను, ప్రాముఖ్యతను తెలుసుకోలేక పోతున్నారంటే ఇక పట్టణాలలోని వ్యక్తులు వీటిని ఎలా తెలుసుకుంటారు? అందుకే అప్పుడప్పుడూ వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసి, వివిధ రకాల మొక్కలను గురించి సమాజానికి తెలియజేయాలి. అందుకే నేను వివిధ రకాల మొక్కలను సేకరిస్తున్నాను. మనదేశం అనేక ఔషధ మొక్కలకు ఆలవాలం. అమూల్యమైన అనేక ఆయుర్వేద మొక్కలు వున్నాయి. వీటితో అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వేద ఔషధాలు తయారు చేయవచ్చు. ప్రస్తుతం పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించాలంటే అంతరించిపోతున్న మొక్కలను కాపాడుకోవటం మన విధి. అడవులను నరికేస్తూ, సేద్యపు భూములుగా మారుస్తున్నాం. మన అనారోగ్యాలకు మనవద్దే ఔషధాలు పెట్టుకొని వాటిని కనుమరుగు చేసుకుని ప్రస్తుతం విదేశాల నుండి మందులు దిగుమతి చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది" అని వాపోయాడు రమేష్.

విద్యార్థిగానే రమేష్ చేస్తున్న ఈ కృషిని 'పల్లెసృజన' మనస్ఫూర్తిగా అభినందిస్తోంది. ఇతని వివరాలను నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్‌కు, అవార్డు కొరకు పంపడం జరిగింది. భవిష్యత్తులో కూడా తన ఈ కృషిని కొనసాగించాలని, అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని 'పల్లెసృజన' సంఘం అధ్యక్షులు బ్రిగేడియర్ పోగుల గణేశం తెలియజేశారు.

విత్తనాల రమేష్ స్ఫూర్తిగా ఎందరో యువత ఇలాంటి జీవవైవిధ్య రక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, దీనికై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజ సేవకులు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు మనస్ఫూర్తిగా ప్రోత్సహించాలని 'పల్లెసృజన' కోరుతున్నది. ●

**విత్తనాల రమేష్ మొబైల్ నెం. : 84989 08182.**

## NIF లో మీకు అవసరమైన ఇన్నోవేషన్‌ల అన్వేషణ

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ గత 14 యేళ్ళుగా సేకరించిన గ్రామీణ ఇన్నోవేషన్లు, సాంప్రదాయ జ్ఞానం ప్రజలందరికీ అందుబాటులో వుండటానికై ఒక వెబ్‌సైట్ తయారు చేసింది. ఈ జ్ఞానమంతా వెబ్‌సైట్ www.nifindia. org లో చూడవచ్చు. అలాగే మీకు ఏ సమస్యకైనా పరిష్కారం ఈ జ్ఞానం కోశంలో వుందో లేదో తెలుసుకోవాలనుకుంటే

## NIF టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 5555

కు కూడా ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. కానీ ఫోన్‌లో మాట్లాడాలనుకునేవారు ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే సంప్రదించవలసి వుంటుంది.

# 'పేటెంట్ హక్కు' వివరాలు - లాభాలు

'పల్లెసృజన' సంస్థ స్థాపించినప్పటినుండి ఎన్నో రకాల ఇన్నోవేషన్లను వెలికి తీసి సమాజానికి అందించటమే కాక, ఆ ఇన్నోవేటర్‌కు తన సృజనపై సంపూర్ణ హక్కులను కల్పించటానికి ఎన్.ఐ.ఎఫ్. సహకారంతో "పేటెంట్"ను కూడా ఇప్పించటం జరుగుతుంది. కొంతమంది ఇన్నోవేటర్లకు తమ సృజనకు పేటెంట్ ఎందుకు చేసుకోవాలి, ఎలా చేసుకోవాలి అన్న వాటిపై అవగాహన కల్పించేందుకై ఈ క్రింద పేటెంటు గురించిన వివరణను అందిస్తున్నాము.

**పేటెంట్ అంటే ఏమిటి?**

వ్యక్తి, సమూహము, కంపెనీ ఎవరైనా కనుగొన్న ఏదైనా కొత్త వస్తువు/ ఆలోచనకు భారత ప్రభుత్వం చట్టపరమైన హక్కును కల్పిస్తుంది. దీనినే 'పేటెంట్' అంటారు. ఇన్నోవేషన్‌ని ఒకసారి పేటెంట్ చేస్తే ఆ ఇన్నోవేటర్ అనుమతి లేనిదే ఎవ్వరూ ఆ వస్తువును సొంతంగా తయారు చేయటం కాని, వాడటం కాని, అమ్మటం కాని చేయడం చట్టరీత్యా నేరం.

**పేటెంట్ కొరకు ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు ?**

ఇన్నోవేటర్లు తమ సొంతంగా కాని, లీగల్ ప్రతినిధి (న్యాయసలహాదారుడు/ న్యాయవాది) ద్వారా కాని పేటెంట్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. 'నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్' (ఎన్.ఐ.ఎఫ్.) ఇన్నోవేటర్ల తరపున వారి కొరకు ఉచితంగా పేటెంట్‌ను భారత ప్రభుత్వ కార్యాలయంలో దరఖాస్తు చేస్తుంది. దీనికై 'పల్లెసృజన'ను సంప్రదించవచ్చు.

**పేటెంట్‌కు దరఖాస్తు చేసుకోవటానికి అనుసరించ వలసిన పద్ధతులు :**

భారత ప్రభుత్వం వారి పేటెంట్ కార్యాలయాలు దేశంలోని నాలుగు ముఖ్య పట్టణాలు 1. ముంబయి, 2. చెన్నయ్, 3. కలకత్తా, 4. కొత్త ఢిల్లీ లలో ఉన్నాయి. ఈ నాలుగు కార్యాలయాల్లోని మీకు అనువైన చోట పేటెంట్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ దరఖాస్తు ఇంటర్ నెట్ నుండి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు (www.ipindia.nic.in). ఇన్నోవేటర్ తయారు చేసిన వస్తువును గురించి లిఖిత పూర్వకమైన పత్రాన్ని పూర్తి సమాచారంతోగాని, లేదా ప్రధాన అంశాలతో కాని తయారు చేసి ఏదేని పేటెంట్ కార్యాలయంలో సమర్పించాలి. ఈ పత్రాన్ని పోస్టు ద్వారాగాని, ఇంటర్‌నెట్ ద్వారాగాని లేదా ప్రత్యక్షంగా సమర్పించవచ్చు. ఒక పేటెంట్‌లో ఒకరు లేదా ఒకరికన్నా ఎక్కువ మంది ఇన్నోవేటర్ల పేర్లు ఉండవచ్చు.

**పేటెంటు దరఖాస్తు చేసిన తర్వాత పేటెంట్ కార్యాలయం ఏమి చేస్తుంది?**

ఒకసారి పేటెంట్‌కై దరఖాస్తు చేసుకున్న తర్వాత భారత పేటెంట్ కార్యాలయం ఇన్నోవేటర్‌కు ఒక పేటెంట్ రెఫరెన్స్ నంబరు ఇస్తుంది. పేటెంట్ కార్యాలయం ఆధ్వర్యం లో మీ దరఖాస్తును ఇన్నోవేషన్‌కి సంబంధించిన నిపుణులతో విశ్లేషణ చేయిస్తారు. ఒకవేళ ఇనర్నోవేటర్‌లు కనుగొన్న వస్తువు కొత్తది అని తేలితే 'పేటెంట్ మంజూరు' చేస్తారు. ఒకవేళ ఇన్నోవేటర్లు కనుగొన్నది కొత్త వస్తువు కాదు అని తెలిస్తే పేటెంట్‌ను తిరస్కరిస్తారు. పేటెంట్ నమోదు, పరిశీలన, మంజూరు చేయటానికి 5 నుండి 8 సంవత్సరాల సమయం కూడా పట్టవచ్చని గమనించాలి.

**పేటెంట్ ద్వారా డబ్బు సంపాదించడం ఎలా?**

భారత ప్రభుత్వం ఇన్నోవేటర్‌కు పేటెంట్ మంజూరు చేసిన తర్వాత అతను పొందే లాభాలు చాలా ఉన్నాయి. ఒకవేళ ఎవరైనా ఇన్నోవేటర్ కనిపెట్టిన వస్తువును తయారు చేసి, మార్కెట్లో అమ్ముకోవాలి, లేదా దిగుమతి చేసుకుని స్థానికంగా తయారు చేసి మార్కెట్లో అమ్మాలి అనుకుంటే వారు చట్టబద్ధంగా ఇన్నోవేటర్ అనుమతి తీసుకోవాల్సి వుంటుంది. దీనినే లైసెన్సింగ్ అంటారు. దీనివల్ల తయారయ్యే వస్తువుపై కొంత ధనాన్ని ఇన్నోవేటర్‌కు తయారీదారుడు ఇస్తాడు. ఇలా పేటెంట్ హక్కులను వేరే ఎవరికైనా ఇవ్వాలంటే చట్టపరమైన కొన్ని పద్ధతులను పాటించాల్సి వుంటుంది. ఇన్నోవేటర్ కోరినచో ఎన్.ఐ.ఎఫ్./ పల్లెసృజన ఈ విషయంలో ఇన్నోవేటర్లకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంది.

**పై విషయాలను శ్రద్ధగా పరిశీలించి ఇన్నోవేటర్లు నేరుగా కాని, 'పల్లెసృజన'/ ఎన్.ఐ.ఎఫ్. ద్వారా కాని పేటెంట్ పొంది మీ జ్ఞానానికి చట్టబద్ధత కల్పించుకోవాలని కోరుతున్నాము.**

**- ఎడిటర్**




**భయంకరమైన తుఫాను తాకిడికి మహా వృక్షాలే కూలిపోయాయి, మా పొలం కూడా నామరూపాలు లేకుండా పోయి వుంటుంది అనుకున్నాము. కానీ, విచిత్రం ఉదయం వెళ్ళి చూస్తే, వరి పిలకలు కొంత నేలకు వంగి ఉన్నాయి. అరటి చెట్లు కొంతవరకే దెబ్బతిన్నాయి. చుట్టుపక్కల అన్ని పొలాలు, అన్ని తోటలు నేలమట్టమయ్యాయి. అది చూసి నేనే కాదు, చుట్టుపక్కల వాళ్ళూ ఆశ్చర్యపోయారు.**

అక్టోబర్ 12, 2014 మిగతా ప్రపంచానికి సాధారణంగానే గడిచిపోయినా, విశాఖ పట్టణం పరిసర ప్రాంతాల వారికి మాత్రం ఆరోజు, ఆ రాత్రి మర్చిపోలేని 'కాళరాత్రి' గా మిగిలిపోయింది. 'హుధ్ హుధ్' తుఫాను సృష్టించిన బీభత్సం పేపర్లలో చదివితే, టీవీలలో చూస్తే అర్థం కాదు. అది అనుభవించిన వారికే తెలుస్తుంది దాని పూర్తి ప్రభావం. ఆ ప్రాంతంలో దాదాపు 80 శాతం మహా వృక్షాలే నేలకూలిపోయాయి. చిన్న ఇళ్ళు, పాకలు నామరూపాలు లేకుండా పోయాయి. తుఫాను వస్తుందని ముందుగా వాతావరణ శాఖవారు హెచ్చరికలు జారీ చేసినా, అందరూ దానికి సిద్ధంగా వున్నా, దాని ప్రభావం మాత్రం వర్ణణాతీతం. ఏదో భయంకరమైన సినిమా చూస్తున్నట్లనిపించింది. మేము నివసిస్తున్న ఇల్లు గడగడలాడిపోయింది.

ఈ భయంకరమైన తుఫాను తాకిడికి మహా వృక్షాలే కూలిపోయాయి, మా పొలం కూడా నామరూపాలు లేకుండా పోయి వుంటుంది అనుకున్నాము. కానీ, విచిత్రం ఉదయం వెళ్ళి చూస్తే, వరి పిలకలు కొంత నేలకు వంగి ఉన్నాయి. అరటి చెట్లు కొంతవరకే దెబ్బతిన్నాయి. చుట్టుపక్కల అన్ని పొలాలు, అన్ని తోటలు నేలమట్టమయ్యాయి. అది చూసి నేనే కాదు, చుట్టుపక్కల వాళ్ళూ ఆశ్చర్యపోయారు. కారణమేంటా అని విశ్లేషించగా మేము కొంతకాలం క్రితం చేపట్టిన "సేంద్రియ వ్యవసాయ పద్ధతులే" అని నిర్ధారణకు వచ్చాము.



"తుఫాను దెబ్బకు ఎదురొడ్డి నిలిచిన విజయ గారి అరటి తోట"

మా చుట్టుపక్కల వాళ్ళు కొందరు 'సేంద్రియ పద్ధతి'నే వాడుతున్నా, వారు సేంద్రియ ఎరువులను స్వంతంగా తయారు చేసుకోకుండా మార్కెట్లో కొనుగోలు చేసినవి వాడటం జరిగింది. మేము మా పొలంలోనే దేశీయ ఆవు పేడ, మూత్రాలతో స్వయంగా మా పొలంలోనే తయారు చేసిన పదార్థాలు వాడుతున్నాం కనుక మాది 100 శాతం సేంద్రియ పద్దతి అని ఖచ్చితంగా చెప్పగలం. బహుశా దీని కారణంగానే మా పొలము, తోటలు దెబ్బతినకుండా కొద్ది రోజుల్లోనే నిలదొక్కుకొని, ఆరోగ్యవంతంగా ఎదగ సాగాయి. అసలు మేము సేంద్రియ పద్ధతిలో వ్యవసాయాన్ని చేపట్టేందుకు దారి తీసిన పద్ధతులను గురించి వివరిస్తాను.

అది ప్రకృతిని చూస్తూ తన్మయత్వం చెంది దానికి హాని చేయకుండా వ్యవసాయం చేయాలి అనుకుంటున్న రోజులు. ఆ ఆలోచన రాగానే కొంత పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం ప్రారంభించాను. ముందుగా అరటి సాగు చేపట్టాను. పంట బాగా వచ్చింది, అందరూ అభినందించారు. కానీ పంటను మాత్రం తక్కువ ధరకు అమ్మాల్సి వచ్చింది.

ఇలా కొన్ని రోజులు గడిచాయి. ఒకరోజు అరటి పండ్లను మార్కెట్‌కు తరలించేందుకు వ్యాన్‌లో ఎక్కించిన తర్వాత నేను కూడా ఆ వ్యాన్‌తో పాటు వెళ్ళటం జరిగింది. అక్కడ వ్యాపారస్తుడు పండ్లను వ్యాన్ నుండి దించుకున్న వెంటనే వాటిపై ఒక రసాయనాన్ని వెదజల్లడం (స్ప్రే చేయటం) గమనించాను. ఆ వెదజల్లిన రసాయన సీసాను చడగా దానిపై "ఇది మిక్కిలి విషపూరితమైనది" అని వ్రాసి వుంది. దీన్ని పండ్లపై ఎందుకు స్ప్రే చేస్తున్నారు అని అడిగితే 'పండ్లు వెంటనే మాగటానికి, త్వరగా అమ్మటానికి' అని సమాధానమిచ్చారు.

నేను అవాక్కయ్యాను. ప్రజలు ఎంతో


"తుఫాను తాకిడికి కూడా దెబ్బతినని అరటి గెల"

ఆరోగ్యకరమైనవి అనుకుని తినే అరటి పండ్లను కూడి విషపూరితం చేస్తున్నారే అని ఆశ్చర్యానికి గురి కావటం, ఇకనుండి మార్కెట్‌లో లభించే అరటి పండ్లు తినకూడదు అని నిర్ణయించుకోవటం జరిగింది. అలా అని ఎన్ని రకాల పండ్లను తినకుండా ఉండగలం అనిపించింది. దీనికి మార్గమేమిటి అని ఆలోచిస్తుండగా ఒకరోజు చిన్నజీయర్ స్వామి వారిని దర్శించుకోవటము, వారు నీ సమస్యకి సేంద్రియ వ్యవసాయం చేయటమే మార్గమని సలహా ఇవ్వటం జరిగింది.

నేను సేంద్రియ వ్యవసాయం చేయగలనా? అని ఆలోచించాను. ఎందుకు కాదు? స్వామివారే చెప్పారు కదా మార్గం దొరకక పోదు అని ఇంటర్‌నెట్‌లో వెతకటం ప్రారంభించాను. అందులో దేశీయ ఆవును గురించిన గొప్పతనాన్ని, సుభాష్ పాలేకర్ గారి 'పెట్టుబడి లేని వ్యవసాయం' గురించి వివరంగా తెలుసుకున్నాను.

సేంద్రియ వ్యవసాయానికి దేశీయ ఆవు పేడ, మూత్రంలతో కొన్ని రకాల పదార్థాలను తయారు చేసుకోవటమే కదా, కొంతవరకు కష్టపడితే ఈ రకమైన వ్యవసాయం బావుంటుంది అని ఆలోచించాను. నూరు శాతం సేంద్రియ వ్యవసాయం చేయాలని నిర్ణయించు కున్నాను. దేశీయ ఆవు పేడను, మూత్రాన్ని వినియోగించి, జీవామృతం, వేప చెక్కలను ఉపయోగించి మొదట అరటి తోటకు వాడటం ప్రారంభించాను. ఆ తర్వాత వరి, అల్లం, చెఱకు, కూరగాయలు సాగు చేయయటం కూడా సేంద్రియ పద్ధతిలో చేయటం మొదలెట్టాను. అన్ని పంటలు బాగా ఆరోగ్యవంతంగా ఎదుగుతున్నాయి, అరటి తోట కూడా పెద్ద పెద్ద గెలలు వేయటం మొదలు పెట్టింది. అప్పుడే భయంకరమైన "హుధ్ హుధ్ తుఫాను" విశాఖను తాకబోతోని వార్తలు విన్నాము.

అక్టోబర్ 8వ తేదీన వార్తల్లో 'హుధ్ హుధ్ తుఫాను' 12వ తేదీ ఉదయం విశాఖను తాకబోతోందని హెచ్చరికలు విన్నాము. మేము మాత్రం గతంలో వచ్చిన తుఫాన్‌ల లాగానే ఇది కూడా తన దిశ మార్చుకుని వెళ్తుంది విశాఖను తాకకుండానే వెళుతుందిలే అని అనుకున్నాము. కానీ అలా జరగలేదు. 11వ తేదీ సాయంత్రం ఈదురు గాలులు వీచడం ప్రారంభించాయి. వార్తల్లో ఆ గాలులు గంటకు 200 కి.మీ. వేగంతో వీస్తాయి, ప్రజలందరూ జాగ్రత్త వహించాలని హెచ్చరికలు చేస్తున్నారు. అవి మా జీవితాలకు, మా పొలాలకు హెచ్చరికలుగా భావించాము. మొత్తానికి తుఫాను విశాఖను తాకింది. మేము భయభ్రాంతులకు, కష్టాలకు గురయ్యాము. మా పంటలు గాలి వేగానికి నేలకు వంగిపోతున్నాయి. దేవున్ని ప్రార్థించటం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి.

దాదాపు ఆరు అడుగుల ఎత్తు పెరిగిన వరి పంట




చెక్కు చెదరని చెఱకు తోట

వర్షం..... కనీ వినీ ఎరుగని వర్షం.... ఆ ప్రాంతమంతా పెద్ద ఈతకొలనుగా మారిపోయింది. మేము మాత్రం దేవుని ప్రార్థిస్తునే ఉన్నాం. “దేవుడా మా పొలాలని, మేమెంతో ప్రాణప్రదంగా చూసుకునే మా పశు సంపదను ఈ తుఫాను నుండి రక్షించు” అని. వాన వెలిసింది. తుఫాను తాకిడి తగ్గింది. కానీ, మేము బయటికి వచ్చే పరిస్థితి లేదు. కారణం హోరున గాలి. భయంకరమైన శబ్దంతో ప్రపంచం అంతరించి పోతోంది అన్నంత భయం కలిగించే వేగంతో గాలులు వీచాయి. నిస్సహాయ పరిస్థితి. ఈ ప్రకృతి బీభత్సం నుండి కాపాడమని దేవున్ని వేడుకున్నాము. మా ఇల్లు భూకంపం వచ్చినట్లు వణికిపోయింది. గోశాల కప్పు ఎగిరిపోయింది. దూలాలు విరిగిపోయాయి. మా జనరేటర్ షెడ్డు కూలిపోయింది. ఇవన్నీ మా ఇంటి కిటికీలోనుంచి చెప్పానుగా.... ఏదో భయంకరమైన సినిమా చూస్తున్నట్లు చూస్తూ వుండిపోయాము. విచిత్రం! ఇంతటి భయంకర వాతావరణంలో కూడా చక్కటి వెన్నెల అంది. అన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రకృతి తన శక్తికి వ్యతిరేకంగా ఏమవుతుందో చూడండిరా అని హెచ్చరికగా చేసిన ప్రత్యేమైన ఏర్పాటు అనిపించింది.

ఉదయం 5-6 గంటల మధ్య బయటికి రాగలిగాము. ఆశ్చర్యంగా మా పొలాలు వంగిపోయాయి కానీ, ఏమీ దెబ్బతినలేదు. అరటి తోట మాత్రం కొద్దిగ దెబ్బ తిన్నది. పశువులన్నీ క్షేమంగా ఉన్నాయి. ఈ తుఫానులో సర్వం కోల్పోయిన చుట్టుపక్కల వాళ్ళు, ఈ విచిత్రాన్ని చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇది ఎలా జరిగిందో ఎవరికీ అర్థం కాలేదు. అప్పుడు మా వ్యవసాయ పద్ధతుల గురించి తెలిసిన కొందరు మీరు వాడే ప్రకృతిసిద్ధమైన వ్యవసాయ పద్ధతులు, మీ సంస్కృతిలోని ధార్మిక చింతనలకి మీరు మనసారా దేవుడికి చేసిన ప్రార్థనలు, ముఖ్యంగా మీ గురించి కాకుండా, మీ పొలము, పశువులని కాపాడమని చేసిన విన్నపాలే దీనికి కారణమని చెప్పారు...... నిజమేననిపించింది.

ఒక వారం తర్వాత తుఫాను వలన జరిగిన బీభత్సాన్ని, నష్టాన్ని అంచనా వేయటానికి ప్రభుత్వ అధికారులు కొందరు విశాఖపట్టణం వచ్చారు. చుట్టుపక్కల అంతా నష్టం జరిగిందని వ్రాసుకున్నారే కాని, మా పొలం గురించి మాత్రం ఏమీ నష్టం జరగలేదు అని తీర్మానించారు. కొంత చర్చ జరిగిన తర్వాత మా పొలం గురించిన వివరాలు, మా వ్యవసాయ పద్ధతులను ‘పంట నష్టాలు’గా వ్రాసే బదులు “విజయ గాథలు” గా వ్రాసుకున్నారు. వారు మా చెఱకు తోట చూసి ఆశ్చర్యపోయారు. ఇంతటి తుఫానుని తట్టుకొని మీ తోట ఎలా నిలబడగలిగింది అని ఆశ్చర్యపోయారు.

మేము మా వరి పొలంలో 200 సంవత్సరాల పూర్వం వున్న “నారాయణ కామిని” రకం వడ్లను వేశాము.



200 సం.ల కాలం నాటి “నారాయణ కామిని” వరి వంగడం

వీటి గడ్డి దాదాపు 6 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. అయినా అది కూడా ఏమాత్రం దెబ్బ తినలేదు. తర్వాత మామూలుగా వరి కోతలు చేశాము, దిగుబడి కూడా ఏమాత్రం తగ్గలేదు. చుట్టుప్రక్కల వరి వేసినవారు మాత్రం చాలా దెబ్బతిన్నారు. దీనికి కారణం మేము గత రెండు సంవత్సరాల నుండి అవలంభిస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులే, దానివలన ఉత్పన్నమయ్యే మిత్రపురుగులు, వాన పాములు, మా అదృష్టానికి తోడు ఆ ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో వున్న కందిరీగలు.

సుభాష్ పాలేకర్ గారు చెప్పిన పద్ధతులను అన్నింటిని అవలంభిస్తున్నాము. గోమయము, మూత్రము, బెల్లం, వివిధ రకాల పప్పు దినుసుల పిండితో చేసిన "జీవామృతం" మొదలైనవి వాడాం. ఇప్పుడు ఎఎహెచ్ఎఫ్ వారు డా. వై.ఎల్. నేనే గారి ఆధ్వర్యంలో పురాతన గ్రంథాల నుండి సేకరించిన "సేంద్రియ వ్యవసాయ పద్ధతుల"నే వాడుదామని నిర్ణయించుకున్నాము.

మా యీ అనుభవాన్ని మీ ముందు ఉంచుతున్నాము. మేమేదో గొప్పగా చేశామని మేము చెప్పటం లేదు. మేం వేసింది సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో మొదటి అడుగులు మాత్రమే. ఇంకా చాలా చేయాల్సి వుంది. మాతో కలిసి నడవాలనుకున్న వాళ్ళు మీ అభిప్రాయాలు చెప్పాలనుకున్నవాళ్ళు సంప్రదించవలసిన చిరునామా :

అల్లూరి విజయ ఫోన్ : 97017 06432

# సేంద్రియ పద్ధతిలో బెల్లం తయారీ

హుధ్ హుధ్ తుఫాను బీభత్సం తర్వాత చాలామంది మా పొలానికి వచ్చి మా వ్యవసాయ పద్ధతులను గురించి వాకబు చేశారు. కొందరు మా పద్ధతులే వాడుతామని ఉత్సాహం చూపారు.

మా పొలంలోని ప్రకృతి సిద్ధబగా పెరిగిన చెఱకుతో బెల్లం తయారు చేయాలనుకున్నాం. చుట్టుప్రక్కల గ్రామాలను దర్శించి, వారు బెల్లం చేసే పద్ధతులను గమనించాం. వారు బెల్లం తయారీలో పంచదారతో పాటు సూపర్ ఫాస్ఫేట్, హైడ్రాక్స్ లాంటి రసాయన పొడులను వాడుతామని, అవి వాడనిదే బెల్లం తయారు కాదని చెప్పారు.

మేము ఏ రకమైన రసాయనాలు వాడకుండా బెల్లం తయారు చేయాలని నిర్ణయించుకొని సాఫల్యత సాధించాము. ప్రకృతిసిద్ధమైన బెల్లాన్నే తయారు చేశాం. మాకు బెల్లం తయారీలో సహాయం చేసిన నిపుణుడు కూడా నేనింతవరకు ఏ రసాయనాలు వాడకుండా బెల్లం తయారు చేయటం చూడలేదు. మీ బెల్లం చాలా బావుంది, నాణ్యంగా వుంది, రుచిగా కూడా ఉంది అన్నాడు. అది కొన్న చాలామంది కూడా అద్భుతంగా ఉందని ప్రశంసించారు.

మేము గుజరాత్ నుండి 'గీర్' ఆవులను దిగుమతి చేసుకుని, పాల వ్యాపారం ప్రారంభించాము. మాదగ్గర పాలు కొన్నవారు చిక్కగా, రుచిగా వున్నాయని చెప్పారు. దానికి కారణం ఆ ఆవులకి మేము తినిపించే ప్రకృతిసిద్ధమైన "దాణా" అని మాకు తెలుసు.

-అల్లూరి విజయ.



ఎలాంటి రసాయనాలు వాడకుండా బెల్లం తయారీ

## రక్షక దళానికి మంచి తోడు

# దిక్సూచి అమర్చిన "హెల్మెట్"



చిత్తూరు జిల్లా కుప్పంకు చెందిన మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లమా చదువుతున్న విద్యార్థి ఎ. వివేక్ రక్షక దళానికి ఉపయోగ పడేలా ఒక హెల్మెట్ నమూనాను రూపొందించాడు. అతని ఆలోచన ప్రకారం ఈ హెల్మెట్ క్రింద తెలిపిన విధంగా పనిచేస్తుంది.

రక్షక దళం (మిలటరీ)కు చెందిన వారు ఎటువైపు వెళుతున్నారో తెలియనంతగా ఒక్కోసారి ప్రయాణం సాగించాల్సి వస్తుంది. అలాంటప్పుడు వారికి దారి చూపించేది ఒక్క 'దిక్సూచి' మాత్రమే. కాబట్టి అలాంటి వారికి ఒక దిక్సూచిని కూడా ఇవ్వటం జరుగుతుంది. ప్రతి రక్షక భటుడూ తన విధి నిర్వహణలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సి వుంటుంది. దీనితో పాటు వారికి అవసరమైన మందుగుండు సామాగ్రి, ఇతర నిత్యావసరాలు గల ఒక సంచిని కూడా వారు మోయాల్సి వుంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఒక్కోసారి ప్రతికూల వాతావరణంలో దిక్కులు తెలియక దారితప్పి సరియైన సమయంలో సరియైన ప్రదేశానికి చేరుకోకపోతే, దేశ రక్షణకు ముప్పు వాటిల్లే అవకాశముంది. అలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రత్యేకంగా దిక్సూచిని ఎక్కడైనా జార విడుచుకునే అవకశముంది.

కాబట్టి ఈ దిక్సూచి ప్రత్యేకంగా విడిగా కాకుండా హెల్మెట్‌కే అమరిస్తే బావుంటుందని ఆలోచించాడు వివేక్. రక్షక భటుడు హెల్మెట్‌ను ఎటువంటి పరిస్థితుల్లో జారవిడుచుకోడు. కాబట్టి ఆ హెల్మెట్‌కే దిక్సూచిని అమరిస్తే తాను దారి తప్పినప్పుడు హెల్మెట్‌ను తీసి, దాక్కులను చూసుకుని తన ప్రయాణాన్ని సాగించి గమ్యం చేరుకోవచ్చునని ఇతని ఆలోచన.

ఇలాంటి పరిస్థితి దేశ సరిహద్దులను కాపాడే రక్షక భటులకే కాదు, సబ్‌మెరైన్ (సముద్రపు అడుగున ప్రయాణం సాగించే రక్షక దళం), వైమానిక దళం, నేవీదళం, స్కౌట్లు లాంటి వారితో పాటు, పెద్ద పెద్ద బొగ్గు గనులలో పనిచేసే కార్మికులు కూడా హెల్మెట్ తప్పక ధరించాల్సి వుంటుంది. కాబట్టి ఇటువంటి వారికి ఇది చాలా ఉపయోగ కరంగా వుంటుందని అంటున్నాడు వివేక్.

వివేక్ క్రియాశీలక హెల్మెట్‌ను పల్లెసృజన విశేషజ్ఞులతో సంప్రదించి రక్షణ శాఖకు పంపనున్నది.

వివేక్ మొబైల్ నెం. : 88972 14188





# రైతన్నకు బాసటగా రైతుల ఇన్నోవేషన్లు

వరుణుడు కరుణించాడు. తొలకరి వర్షాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను సమృద్ధిగా కురిశాయి. ఇక రైతన్న విత్తనం వేసేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సంవత్సరం పంటలు విరివిగా పండాలని, రైతన్న కళ్ళల్లో ఆనందం తొణికిసలాడాలని 'పల్లెసృజన' కోరుకుంటోంది. విత్తనాలు వేసినన తర్వాత రైతుకు ప్రధానమైన పని పంటలను క్రిమి, కీటకాల బారినుండి కాపాడుకునేందుకు పురుగు మందులను స్ప్రే చేయడం. ఇందుకు అనువుగా మన "రైతుల కొరకు రైతులు తయారు చేసిన సృజనలు" పల్లెసృజన కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయి. వాటి వివరాలను ఇక్కడ అందిస్తున్నాము. రైతాంగం తమకు అనువైన స్ప్రేయర్‌ను ఎన్నుకొని మీ పంటలను కాపాడుకోవలసిందిగా కోరుతున్నాము. ఈ స్ప్రేయర్లను పల్లెసృజన అనుబంధ సంస్థ అయిన 'క్రియేటివ్ మైండ్స్' ద్వారా మీకు అందిస్తోంది.



## బొమ్మగాని మల్లేష్ రూపొందించిన స్ప్రేయర్లు

### సోలార్ స్ప్రేయర్

ఈ సోలార్ స్ప్రేయర్ దాదాపు పవర్ స్ప్రేయర్‌తో సమానమైన శక్తితో మందును వెదజల్లుతుంది. సోలార్ ద్వారానే దీని బ్యాటరీ చార్జింగ్ అవుతుంది. స్ప్రే చేసేందుకు మనిషి తన శక్తి వినియోగించాల్సిన అవసరం లేదు. ఈ సోలార్ స్ప్రేయర్‌తో పాటు ఒక లైటు, సెల్ ఫోన్ ఛార్జింగ్ చేసుకునే సదుపాయం కూడా లభిస్తుంది. ఈ స్ప్రేయర్లు ఇప్పటికే 2000 మంది రైతుల మన్ననలు అందుకుని విరివిగా అమ్ముడు పోతోంది.



**దీని ప్రత్యేకతలు :**

- మిగతా స్ప్రేయర్లకన్నా 6–8 కిలోల బరువు తక్కువ.
- పెట్రోలు ఖర్చు లేదు. రైతు శ్రమను తగ్గిస్తుంది.
- దీనిలో భారీ శబ్దం, వాతావరణ కాలుష్యం వుండదు.
- 5–6 గంటలలో బ్యాటరీ ఛార్జింగ్ అవుతుంది.
- ఎటువంటి అవాంతరాలు లేకుండా 8 గంటల పాటు పనిచేస్తుంది.
- ఈ పంపుతో గంటకు ఒక ఎకరా ప్రత్తి, మిరప పంటలపై మందును స్ప్రే చేయవచ్చు.

### సైకిల్ స్ప్రేయర్

సైకిల్‌పై అమర్చుకుని ఒకే ఒక వ్యక్తి పొలానికి పురుగు మందును పిచికారి చేసుకునేందుకు వీలుగా వున్న ఈ సైకిల్ సాధారణ రైతులను బాగా ఆకట్టుకున్నది. సైకిల్ వెనక చక్రానికి వున్న 'చైన్ స్ప్రాకెట్'కు అనుసంధానం చేయటం వల్ల సైకిల్‌ను తోసుకుంటూ వెళితే అది పిస్టన్‌ను కదిలించటంతో పంపు పని చేస్తుంది. సమయం వృధా కాకుండా ఒకే వ్యక్తి పురుగు మందును పిచికారి చేసుకుని, పని అయిపోయిన వెంటనే మళ్ళీ సైకిల్‌ను తదావిధిగా వాడుకోవచ్చు.





- నిర్వహణ ఖర్చులు వుండవు
- దీనికి పెట్రోలు, బ్యాటరీ లాంటి ఏ శక్తీ అవసరం లేదు.
- సైకిల్ చక్రం తిరుగుతుంటే దానికి అనుసంధానంగా పంపు పనిచేస్తుంది.



## సయ్యద్ సుభానీ రూపొందించిన స్ప్రేయర్లు

### బూమ్ స్ప్రేయర్

'బూమ్ స్ప్రేయర్' రైతుల విశేష స్పందనను అందుకుంది. పైప్‌లైన్ చట్రానికి కేవలం క్రిందవైపు మాత్రమే కాకుండా, ఇరువైపులకు కూడా మందు వెదజల్లే నాజిల్‌లను అమర్చటంతో ఎక్కువ పొలానికి స్ప్రే చేస్తుంది. రెండు అడుగుల ఎత్తు నుండి 7 అడుగుల ఎత్తు వరకు పెరిగే ఎలాంటి పైరుపైనైనా మందును స్ప్రే చేయవచ్చు. ఇవి రెండురకాల సైజుల్లో లభిస్తుంది. ఒకటి 36 అడుగుల వెడల్పు, మరొకటి 46 అడుగుల వెడల్పు వుంటుంది. మరో వ్యక్తి సహాయం లేకుండా కేవలం డ్రైవర్ ఒక్కడే పొలానికి మందు స్ప్రే చేసేలా దీన్ని తయారు చేశాడు. డ్రమ్ములో మందు నీరు అయిపోయిన తర్వాత కూడా డ్రైవరే మందు కలుపుకుని ట్రాక్టర్ సహాయంతోనే డ్రమ్ములోని నీరు నింపుకునేలా ఏర్పాటు చేశాడు సుభాని. మార్కెట్లో లభించే ఇతర స్ప్రేయర్లకంటే ఇది భిన్నంగా వుంటుంది. 36 అడుగుల స్ప్రేయర్‌తో రోజుకు 50 నుండి 70 ఎకరాల పొలానికి, 46 అడుగుల స్ప్రేయర్‌తో రోజుకు 70–90 ఎకరాల పొలానికి మందు స్ప్రే చేయగల సామర్థ్యం వుంది. అంతేకాదు 'పల్లెసృజన' సహకారంతో ఈ స్ప్రేయర్ 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించుకుంది.



- 36 అడుగుల స్ప్రేయర్‌కు 14 నాజిల్లు అమర్చబడి వుంటాయి. 12 క్రిందివైపుకు, రెండు నాజిల్లు ఇరువైపులకు వుంటాయి. 50 అడుగుల వెడల్పులో స్ప్రే చేస్తుంది.
- 46 అడుగుల స్ప్రేయర్ 16 నాజిల్లు అమర్చబడి వుంటాయి. 14 క్రిందివైపుకు, రెండు నాజిల్లు ఇరువైపులకు వుంటాయి. 70 అడుగుల వెడల్పులో స్ప్రే చేస్తుంది.
- ఇప్పటికే 50 మందికి పైగా రైతులు వాడి లాభాలను ఆర్జిస్తున్నారు.
- ఆపరేట్ చేయటానికి ఒకే వ్యక్తి (డ్రైవరు చాలు)
- ఒక హెక్టారు స్ప్రే చేయటానికి కేవలం 5 నిమిషాల సమయం పడుతుంది.
- దీన్ని సులభంగా విడదీసి ట్రాక్టరును మామూలుగా వాడుకోవచ్చు.
- మిగతా వాటితో పోలిస్తే పంట నష్టం చాలా తక్కువ.

### నాలుగు నాజిళ్ళ ఖర్చు లేని స్ప్రేయర్



నాలుగు నాజిళ్ళ స్ప్రేయర్ రెండు సిలిండర్లతో పనిచేస్తుంది. ఇది మానవ శక్తితోనే ఇది పనిచేస్తుంది. చిన్న, సన్నకారు రైతులకిది ఎంతో అనువుగా వుండటంతో పాటు, అందుబాటు ధరలో లభిస్తుంది. పైరుపై మందును వెదజల్లే పని త్వరగా పూర్తి చేసుకుని, రైతు మరో పనికి ఉపక్రమించ వచ్చు. వేరుశనగ, వరి, శనగ లాంటి పంటలపై మందును పిచికారి చేసేందుకు ఇది ఎంతో అనువైన స్ప్రేయర్. వేరుశనగ పైరుపై ఒక గంటలోఒక ఎకరా పొలాన్ని పిచికారి చేయవచ్చు.

- ఒక్క నాజిల్ పంపుకన్నా ఎంతో మెరుగ్గా పని చేస్తుంది.
- పెట్రోలు ఖర్చు, కాలుష్యం లాంటివేవీ వుండవు.
- ఒక మనిషి అవలీగా రోజుకు 7–8 ఎకరాల వరకు స్ప్రే చేయవచ్చు.





### రెండు, మూడు చక్రాల స్ప్రేయర్లు

దదాపు రెండు స్ప్రేయర్లు ఒకేవిధంగా ఉంటాయి. కాని, ఒకటి మోటార్ సైకిల్‌తో అనుసంధానంగా వుంటుంది. మరొకటి ఒక వ్యక్తి లాగటంతో పనే చేస్తుంది. చిన్నకారు రైతులు మనిషి నడిపే స్ప్రేయర్‌ను, ఓ మోస్తరు రైతు మోటార్ సైకిల్‌తో నడిపే స్ప్రేయర్‌ను సమకూర్చుకుని తమ పనులను నిరాఘాటంగా చేసుకోవచ్చు. ఈ రెండు స్ప్రేయర్లు మూడు చక్రాల వాహనంపై అమర్చబడి బ్యాటరీ సహాయంతో పని చేస్తాయి. ఈ స్ప్రేయర్లను రైతులు తమకు అనువుగా వుండేలా సలహాలిచ్చి సుభాన్ గారితో తయారు చేయించుకున్నవి. కావాల్సిన రైతులు తమ సామర్థ్యాన్ని బట్టి కావాల్సిన స్ప్రేయర్‌ను పొందగలరు. బ్యాటరీ ఒకరోజు రాత్రి ఛార్జింగ్ చేసుకుంటే 5 గంటల పాటు నిరంతరాయంగా పనిచేస్తుంది. సోలార్ అటాచ్‌మెంట్ అమర్చుకుంటే నిరంతరాయంగా పనిచేస్తుంది.

- 25 అడుగుల వెడల్పులో స్ప్రే చేస్తుంది.
- రెండూ బ్యాటరీ ఆధారంగానే పనిచేస్తాయి.
- కాలుష్యం వుండదు, శబ్దం వుండదు, రైతుకు శ్రమ వుండదు.
- రిపేర్లు సులువుగా చేసుకోవచ్చు.
- ఒక ఎకరా స్ప్రే చేయటానికి దాదాపు 10 నిమిషాల సమయం పడుతుంది.

మరో స్ప్రేయర్ వివరాలు 21వ పేజిలో చూడండి....

**ఈ స్ప్రేయర్లు కావాల్సిన రైతులు సంప్రదించవలసిన చిరునామా :**

**క్రియేటివ్ మైండ్స్,** ఇంటి నెం. 67, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ – 500094.

ఫోన్ : **040–27111959, 65181959** మొబైల్ : **96528 01700** (బి. సుభాష్)

## అలుపెరుగని పోరాటం, నిత్య సృజనాత్మకత మేళవింపు విట్టల రవికుమార్ సృష్టి

# విద్యుత్ లైన్‌మెన్‌ల ప్రాణాలను కాపాడే సాధనం



వరంగల్ జిల్లా హన్మకొండ సమీపంలోని గోపాలపురం గ్రామానికి చెందిన అంబాబాయి, క్రిష్ణమూర్తిల కుమారుడు విట్టల రవికుమార్ మస్తిష్కం ఓ అనంతమైన సృజనాత్మకతతో నిండివుంటుంది. నిత్య జీవన పోరాట యోధుడైన 35 సంవత్సరాల రవికుమార్‌ది భార్య శారద, పెద్ద కూతురు (బి.కాం. కంప్యూటర్స్), చిన్న కూతురు శ్రావ్య (5వ తరగతి)తో కూడిన సాధారణ కుటుంబం. తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు, కాగా తల్లి దివంగతులైనారు. కేవలం 8వ తరగతి వరకు మాత్రమే చదివిన రవికుమార్ జీవనపోరాటం అనర్ఘళంగా ఇంగ్లీషు, హిందీ కూడా నేర్పింది. ఇతని మాటలు వింటుంటే చదివింది 8వ తరగతి వరకు మాత్రమే అంటే ఎవ్వరూ నమ్మరు. ఎంత ధారాళంగా ఏ విషయంపైనా మాట్లాడగలడు.

రవికుమార్ మెదడులో అంచనాలకు మించిన సృజనాత్మకత నిండివుంది. తాను ఏది చేసినా ఓ ప్రత్యేకత, సృజనాత్మకత అందులో ఇమిడి వుండాలనే గుణం. ఎన్నో రకాల ఇన్నోవేషన్లు చేసిన రవికుమార్ ఇటీవల ఒక వినూత్నమైన, అత్యంత ఉపయోగకరమైన విద్యుత్ సంబంధిత పరికరాన్ని కనుగొన్నారు. దీని విశిష్ఠత, ప్రజోపయోగాలను పరిశీలిస్తే ఈ పరికరం ఒక అత్యున్నత పరిశోధన అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆ పరికరం వివరాలను పల్లెసృజనకు అందిస్తున్నాం.....

రవికుమార్ హన్మకొండలో నివాసమున్నపుడు తన సమీపంలోని ఓ ఇంట్లో విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో వారు కరెంటు డిపార్ట్‌మెంట్‌కు ఫోన్ చేయగా ఆ ప్రాంత లైన్‌మెన్ కనెక్షన్ సరిచేయటానికి కరెంటు స్థంభాన్ని ఎక్కడం జరిగింది. అంతకు ముందే ఆ ప్రాంతానికి సరఫరా అయ్యే విద్యుత్‌ను నియంత్రించి మరీ స్తంభాన్ని ఎక్కాడు. అయినా అతను స్తంభం పైకి ఎక్కిన వెంటనే షాక్‌కు గురై మరణించడం జరిగింది. తమ కళ్ళెదుటే మరణించిన ఆ

**వ్యవసాయదారుల మేథోసంపత్తి హక్కులు కాపాడటానికి మీరు సిద్ధమేనా?**



విద్యుత్ లైన్‌మెన్‌ను చూసి అందరూ నిశ్చేష్టులై పోయారు. ఆ లైన్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేసినా విద్యుత్ షాక్‌కు గురి కావటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక విద్యుత్ శాఖ వారు ఇదేదో ఎక్కడో ఎర్తింగ్ ప్రాబ్లమ్ జరగటం వల్ల విద్యుత్ షాక్ తగిలిందని తేల్చివేశారు.

కానీ, రవికుమార్‌కు మాత్రం ఈ విషయాన్ని నమ్మబుద్ధి కాలేదు. విద్యుత్ సరఫరా నిలిపివేసిన తర్వాత లైన్‌కు ఎలా విద్యుత్ సరఫరా అవుతుంది అని ఆలోచించి తనకు తానుగా విశ్లేషణ ప్రారంభించి మొత్తానికి సమస్య ఎక్కడ ఉత్పన్నమై ఒక కార్మికుడిని బలిగొందో కనుగొన్నాడు. దానికి కారణం ఒక ఇంట్లో కరెంటు అంతరాయాలను అధిగమించేకు వారు ఉపయోగించిన ఇన్వర్టరే ఆ కార్మికుడి ప్రాణాలను బలిగొందని తెలుసుకున్నాడు.

గతంలో ఇన్వర్టర్ లేని కాలంలో విద్యుత్ కార్మికులు తాము ఎక్కడ కరెంటు స్తంనం ఎక్కి పనిచేయాలో ఆ ప్రాంతానికి విద్యుత్ సరఫరాను నిలిపివేసి తమ పనులు పూర్తి చేసుకునేవారు. అప్పుడు కరెంటు షాకువల్ల మరణాలు దాదాపు సంభవించేవి కావు. కానీ ఇటీవల కరెంటు కష్టాలను ఎదుర్కొనేందుకు మధ్యతరగతి వ్యక్తులు కూడా తమ ఇళ్ళలో 'ఇన్‌వర్టర్లు' ఏర్పాటు చేసుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే. ఆ ఇన్వర్టర్ కరెంటు పోయినప్పుడు తన ఇంట్లో మాత్రం కరెంటు వుంటుంది కదా అని ఆనందంతో వుంటారు. కానీ అందులోనుంచి ఉత్పన్నమయ్యే విద్యుత్ తమ ఇంటికి విద్యుత్ సరఫరా చేయటంతో పాటు అది కరెంటు సరఫరా ఆగిన స్తంభాల వైపుకు కూడా పయనిస్తూనే వుంటుంది అన్న సత్యాన్ని చాలామంది ఎరుగరు. అలా ఒక ఇంట్లోని ఇన్వర్టర్ మూలంగా విద్యుత్ సరఫరా కరెంటు స్తంభానికి చేరి అక్కడ ఒక కార్మికుడి మరణానికి కారణమైంది.

ఇటీవల పెరిగి ఈ సమస్యల మూలంగా ఇటీవల కొందరు లైన్‌మెన్‌లు ఏదైనా ఒక పోల్ పైకి ఎక్కి పనిచేయాలనుకుంటే ఆ ప్రాంతానికి విద్యుత్ సరఫరా నిలిపివేయటంతో పాటు ఆ స్తంభం నుండి ఏయే ఇంటికి సర్వీస్ ఇవ్వబడిందో తెలుసుకుని ఆ ఇళ్ళంటికి పోయి ఎవరి ఇంట్లోనైనా ఇన్వర్టర్ వుంటే దాని నుండి వచ్చే సరఫరాను కూడా నిలిపివేసి పని చేయాల్సిన అగత్యమేర్పడింది. అంటే ఒక పోల్‌పైన పనిచేయాలనుకుంటే ఆ పోల్ నుండి దాదాపు 20-30 కనెక్షన్‌లు ఇచ్చివుంటే సదరు కార్మికుడు ఆ ఇళ్ళన్నింటికీ వెళ్ళి వారు ఇన్వర్టర్ ఉపయోగిస్తున్నారేమో



**మీ పిల్లల ప్రశ్నలకి సమాధానం తెలియదు అని మీరు చివరిసారిగా ఎప్పుడు ఒప్పుకున్నారు?**




కనుగొని, వాటిని నియంత్రించాలి. ఒకవేళ అలా చేసినా ఆ ఇంట్లోని ఎవరైనా వ్యక్తి ఈ తతంగమంతా తెలియక 'అరే ఇన్వర్టర్‌ను ఎందుకు ఆఫ్ చేశారు' అనుకుని మళ్ళీ ఆన్ చేశారనుకోండి..... ఇక కరెంటు పోల్‌పైన పనిచేస్తున్న వ్యక్తి చావు మూఢినట్లే. అంటే ఇక్కడ సదరు ఇన్వర్టర్‌ను ఆన్ చేసిన వ్యక్తి తనకు తెలియకుండానే ఒక వ్యక్తి చావుకి కారణభూతుడౌతాడు.

ఇలా అన్ని రకాలుగా విశ్లేషించి సమస్యను కనుగొనడంతో పాటు ఈ సమస్యకు పరిష్కారం కూడా ఆలోచించటం మొదలు పెట్టాడు. ఇలా తామెంత జాగ్రత్తలు తీసుకున్నా కరెంటు షాకుతో మరణిస్తున్న వారిని కాపాడాలనే ధ్యేయంతో తన ఆలోచనలకు పదును పెట్టాడు. అతని ఆలోచనలకు తట్టింది "కరెంటు రెండువైపులా ప్రయాణం చెయ్యకుండా ఒకేవైపు ప్రయాణం చేసేలా ఓ సాధనాన్ని తయారు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం అవుతుంది" అనుకున్నాడు.

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, దాదాపు లక్ష రూపాయలకు పైగా వెచ్చించి ఈ పరికరాన్ని తయారు చేశాడు. దాదాపు 30 సంవత్సరాల నుండి తన మెదడులో సుడులు తిరుగుతున్న ఆలోచనలకు ఓ రూపం ఇచ్చి 6 నెలల క్రిందటే ఈ పరికరాన్ని తయారు చేయటం జరిగింది. దీన్ని తయారు చేస్తున్నపుడు కొంతమంది మిత్రులు ప్రోత్సహించి, మరెంతోమంది మిత్రులు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌తో కానిది, నీవెలా తయారు చేద్దామనుకుంటున్నావు? నీ సమయం, డబ్బు వృథా తప్ప ఇది జరిగే పనేనా అని నిరుత్సాహ పరిచినవారూ ఉన్నారు. వీరందరి ప్రశంస, విమర్శలకు ఈ పరికరంతో సమాధానమిచ్చాడు రవికుమార్. దీనికి "వన్ వే ఆల్టర్‌నేటివ్ కరెంట్" అని కూడా నామకరణం చేశాడు.

ఈ పరికరం ఇప్పుడు 'పల్లెసృజన' ప్రోత్సాహంతో పేటెంటుకై నమోదు చేయబడుతోంది. పేటెంటు వచ్చిన వెంటనే దీన్నిన పరిపూర్ణంగా తయారు చేసి మార్కెట్‌లోకి విడుదల చేయాలనుకుంటున్నాడు రవికుమార్. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహముంటే ఈ పరికరాన్ని ప్రతి ఇంటికీ అమర్చినచో ఇకపై విద్యుత్ కార్మికుల అకాల మరణాలకు చెక్ పెట్టడం ప్రధాన ఉద్దేశ్యం.

ఈ పరికరం ద్వారా మరో ఉపయోగం కూడా ఉంది. దీన్ని అమర్చుకున్న తర్వాత ఇక ఎవరైనా ఇన్వర్టర్ వేయించుకోవాలి అనుకుంటే, సంబంధిత సప్లయర్‌ను, మెకానిక్ పిలిపించుకుని, అందుకు తగ్గట్లుగా వైరింగ్‌లు గట్రా మార్చుకోవాల్సిన పని లేదు. ఇకపైనుండి ఇన్వర్టర్ కూడా రెఫ్రిజిరేటర్, కూలర్ లాగా 'ప్లగ్ & ప్లే' పద్ధతిలో ఎవ్వరైనా మార్కెట్‌లో ఇన్వర్టర్ తెచ్చుకుని, ఇంట్లో తమకు అనువైన చోట పెట్టుకుని కేవలం ఒక ప్లగ్‌కు దీన్ని తగిలిస్తే చాలు, ఇల్లంతా ఇన్వర్టర్ కరెంటు సౌకర్యం రావటంతో పాటు మీ కరెంటు మీ ఇంటికి తప్ప మరెక్కడికీ వెళ్ళి దుబారా అయ్యే అవకాశమే లేదు అంటున్నాడు రవికుమార్.

రవికుమార్ తాను తయారు చేసిన ఈ ఇన్నోవేషన్ ను పేటెంట్ వచ్చిన వెంటనే మార్కెట్‌లోకి తీసుకు రావటానికి సిద్ధంగా వున్నాడు. నిత్యం సృజనాత్మకతతో ఆలోచించే రవికుమార్ దీనితో పాటు గతంలో ఎన్నో ఇన్నోవేషన్‌లను



గతంలోనే తయారు చేయటం జరిగింది. వాటి వివరాలు : 1. ఇంటలిజెంట్ షాక్ ఎలిమినేటర్ (అడ్వాన్స్‌డ్ ఆటో మొబైల్స్), 2. రోడ్ ఐ, 3. ప్రొ-టెంపో ఫ్రంట్ వెహికల్ బ్రేక్ వార్నింగ్, 4. లూనర్ పొజిషన్ సిమ్యులేషన్ (హోమ్ వర్షన్), 5. అడ్వాన్స్‌డ్ రూఫ్ లైటింగ్ సిస్టమ్స్ (షాడోలెస్), 6. కాంటాక్ట్‌లెస్ వాల్ రిసెప్టకిల్స్, 7 3600 హ్యూమన్ విజన్, 8. హైలీ డైరెక్షనల్ సౌండ్ రీజనరేటర్, 9. హిడెన్ పిన్ టాప్ & ప్లగ్, 10. వన్ వే ఆల్టర్‌నేటివ్ కరెంట్, 11. సిక్స్ స్ట్రోక్ కూల్ ఇంజన్, 12. ఓజోనైజర్ ఆర్ నెగటివ్ లాన్ జనరేటర్, 13. పెల్టియర్ కార్ ఎయిర్ కండిషనింగ్, 14. వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, 15. కోర్డ్‌లెస్ ఐరన్ బాక్స్, 16. మాన్యువల్ సెగ్-వే (బ్యాటరీ-లెస్ ఆపరేషన్), 17. హైస ఆటిట్యూడ్ ఫ్రీ ఎయిర్ కండిషనింగ్, 18. వైర్‌లెస్ ఎలక్ట్రికల్ స్విచ్‌బోర్డ్, 19. థర్మల్ క్యూబికల్స్ (టూ ఇన్ వన్ ఓవెన్ & ఫ్రీజర్) వర్సటైల్ హీట్ & కూల్ విథౌట్ కంప్రెషర్, 20. లైన్ గైడెడ్ క్యారేజెస్, 21. ఫొటో థర్మల్ పవర్ జనరేషన్ (ఎలిమెంటల్ మెమోరీ ఎఫెక్ట్), 22. మార్షల్ ఆర్ట్ ట్రైనింగ్ రోబోట్, 23. హబ్‌లెస్ వీల్స్, 24. వాక్, క్లైంబ్ సపోర్ట్/ ఎన్‌హ్యాన్సర్స్ ఫర్ వీక్ నీస్, 25. షవర్ టెంపరేచర్ విజువల్ మానిటర్ (బాత్‌రూం ఫిటింగ్స్), 26. ప్లగ్ & ప్లే ఇన్వర్టర్స్, 27. ఇంటిగ్రేటెడ్ పవర్ జనరేషన్)

రవి కుమార్ విట్టల ఇన్నోవేషన్లు సమాజానికి ఎంతో ఉపయోగకరమైనవి వివిధ రంగాలలో ఈ ఇన్నోవేషన్లు ప్రజల సమస్యలను తీర్చడంలోకాని, సామర్థ్యాన్ని పెంచడంలో కాని, సమయాన్ని ఆదా చేయటంలో కాని, ఖర్చు తగ్గించటం లాంటి ప్రభావ వంతమైనవి. ఈ ప్రతిభావంతమైన, సమాజానికి ఉపయోగకరమైన ఇన్నోవేషన్లు ప్రజోపయోగంలోకి రావాలంటే వీటిని విశ్లేషించి, అభివృద్ధిపరచి, మార్కెట్‌లోకి తీసుకువచ్చు విశేషజ్ఞులు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. వీరికి ఏ వివరాలు కావాల్సినా పల్లెసృజనను (ఫోన్ : 9866 00 1678) సంప్రదించ గలరు.

**ఇన్నోవేటర్ రవికుమార్ విట్టల ఫోన్ నెం.**
**90326 42426** ●

# సైకిల్ చక్రాలపై అమర్చిన సోలార్ స్ప్రేయర్



సౌరశక్తితో పనిచేసే ఈ స్ప్రేయర్ 50 లీటర్ల ట్యాంకుసామర్థ్యం కలిగి వుంటుంది. వెనుక భాగంలో 12 అడుగుల పొడవైన పైపుకు 10 నాజిల్లు క్రిందవైపుకు 2 నాజిల్లు ఇరువైపుల అమర్చబడి వుంటాయి. 12 ఓల్టుల సామర్థ్యం గల బ్యాటరీని సోలార్ ప్లేట్‌తో అనుసంధానం చేయటంతో ఇది సౌర శక్తితో ఛార్జింగ్ అయి పంట పొలాలపై సమర్థవంతంగా క్రిమి సంహారిణి మందును పిచికారి చేస్తుంది. పొలంలో 25 అడుగుల వెడల్పులో మందును స్ప్రే చేస్తుంది. 50 లీటర్ల మందుతో సహా ఇది కేవలం 110 కిలోల బరువు వుంటుంది. ట్యూబ్‌లెస్ టైర్లు అమర్చబడిన రెండు చక్రాల వాహనంపై అమర్చబడి వుంటుంది. ఒకే మనిషి సులభంగా లాగుతూ మందును స్ప్రే చేయవచ్చు. ఒక ఎకరం స్ప్రే చేయటానికి కేవలం 10 నిమిషాల సమయం పడుతుంది.

- ❀ ఈ స్ప్రేయర్ పైపులను నిలువుగా కూడా మార్చుకుని పండ్ల తోటలపై పిచికారి చేయవచ్చు.
- ❀ అన్ని రకాల పంట పొలాల్లో పురుగు మందులను స్ప్రే చేసేందుకు అత్యంత అనువైన స్ప్రేయర్.
- ❀ నిర్వహణా ఖర్చులు ఏమాత్రం వుండవు.

**రైతు సోదరులు మీ పంటలకు అనువైనది, మీ ఆర్థిక స్థోమతకు తగ్గ స్ప్రేయర్లను ఎన్నుకొని, పంటలను క్రిమి కీటకాల బారినుండి సమర్థవంతంగా కాపాడుకుని లాభాలను ఆర్జించాలని 'పల్లెసృజన' కోరుకుంటోంది. -ఎడిటర్**

# మొక్కజొన్న కంకులు సులువుగా కాల్చే మదేశ్వరన్ పరికరం



బెంగుళూరు పట్టణంలోని ఆహారం అమ్మే వీధులలో మొక్కజొన్న కంకులు కాల్చి అమ్ముతూ కన్పిస్తాడు 'మదేశ్వరన్'. వృత్తిరీత్యా మొక్కజొన్న కంకులు అమ్మే వ్యక్తి అయినా ప్రవృత్తి రీత్యా ఇతనో ఇన్నోవేటర్ అనే చెప్పాలి. చక్కగా కాల్చిన దోర మొక్కజొన్న కంకులపైన ఉప్పు, నిమ్మరసం, మసాలాలు చల్లి అమ్ముతూ వుంటే వరుసలో నించుని మరీ కొనుక్కుంట వుంటారు ప్రజలు. అంతమందికి కంకులు కాల్చి ఇవ్వాలంటే తగ్గ సెగ రావటం కోసం కాలిన బొగ్గులని నిరంతరం విసురుతూ ఉండాలి.

రిటైరైన వయస్సులో వున్న మదేశ్వరన్‌కి ఇలా రోజూ నాలుగైదు గంటలకు పైగా ఒకచేత్తో విసురుతూ మరో చేత్తో కంకులు కాల్చటం శ్రమతో కూడుకున్న పని అనిపించింది. ఈ శ్రమను తగ్గించడానికి ఏదైనా ఉపాయం ఉందా అని ఆలోచించసాగాడు. తన ఆలోచనలకు ఒక రూపం ఇవ్వటానికి కాగితం, కలం చేపట్టాడు.



కాగితంమీద వున్న ఆలోచనకి ఒక రూపం ఇవ్వటానికి తన చుట్టూ సులభంగా దొరికే వస్తువులని వాడాలని నిర్ణయించుకున్నాడు. ఇంట్లో భోజనం చేసే స్టీలు ప్లేట్లతో తాను తయారు చేయబోయే పరికరానికి రెక్కలు కత్తిరించాడు.

బొగ్గు వేడికి వైర్లు కాలిపోకుండా లోపల రంధ్రం వున్న చెక్కని (వెదురు బొంగు) వాడాడు. దీని ఆధారంగా బ్యాటరీ నుండి ఫ్యాన్ వరకు వైర్లు తీసుకు వెళ్ళడం సులభమైంది. ఈ ఫ్యాన్‌ని తన అవసరానికి అనుగుణంగా వంచుకోవడానికి వీలుగా సదుపాయం కల్పించాడు. దీనినే ఇంజనీరింగ్ పరిభాషలో 'డిగ్రీ ఆఫ్ ఫ్రీడం' అంటారని ఆయనకి తెలియదు. ఆయనకు తెలిసిందల్లా తన అవసరం తీరడం.

ఒకప్పుడు వీధిలో లైట్లు లేని ప్రాంతాల్లో కూడా అతను కంకులు అమ్మాల్సి వచ్చేది. దానికి అనువుగా తన





ఫ్యాన్‌కే ఒక చిన్న లైటు అమర్చుకున్నాడు!

చివరిగా తాను తయారు చేసిన ఫ్యాన్‌కి బ్యాటరీ అమర్చాల్సి వచ్చింది. తాను నిప్పు పక్కనే పనిచేస్తాను కనుక ఆ వేడికి బ్యాటరీ పేలిపోయే అవకాశముంటుంది. కాబట్టి బ్యాటరీని దూరంగా ఉంచాలి. కానీ తాను పనిచేసే ప్రతిచోటికీ తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉండటం కోసం బ్యాటరీని ఒక చెక్క డబ్బాలో అమర్చుకున్నాడు.

తన పరికరాన్ని ఒక ప్రదేశం నుండి ఇంకొక ప్రదేశానికి తీసుకు వెళ్ళేటపుడు కదిలిపోయి వదులైపోతే రిపేరు చేసుకోవడానికి వీలుగా చిన్నచిన్న పనిముట్లు పెట్టుకోవడానికి ఆ చెక్క డబ్బాలోనే ఒక టూల్ బాక్స్ ఏర్పాటు చేసుకున్నాడు.

తన అంతరాత్మ తనని ప్రశ్నిస్తే తానీవిధంగా సమాధానం చెప్తానంటాడు....

ప్రశ్న : ఎంతవరకు చదువుకున్నారు?

జవాబు : కేవలం అక్షరాలు తెలుసు. అంతకు మించి ఏమీ చదువుకోలేదు.

ప్రశ్న : ఇన్ని వస్తువులు ఇంత చక్కగా ఎలా చేయగలుగుతున్నావు?

జవాబు : నేను చిన్నప్పటినుంచీ ప్రయోగాలు చేస్తూ నేర్చుకున్నాను. ఇప్పటికీ అంతే. నాకు ఎదురయ్యే ప్రశ్నలకి సమాధానంగా ఈ పరికరాలు తయారు చేస్తూ వుంటాను. నాకు సరియైన ఆర్థిక స్థోమత లేక ఎక్కువ వస్తువులు తయారు చేయలేకపోతున్నా. ఇంకా ఎన్నో చేయగలను, కానీ అవన్నీ నాకు తిండి పెట్టవు. నాకు సంతృప్తినిస్తాతస్తాయి కనుక చేస్తూ వుంటా.

ఇతను తయారు చేసిన ఇతర వస్తువులు.... సైకిల్ చైన్‌తో తయారు చేసిన మిక్సరు గ్రైండరు, తలుపు తీస్తే 'ఆన్' అయి, తలుపు మూస్తే 'ఆఫ్' అయ్యే ఫ్యాను.... ఇలా అనేకం వున్నాయి. అతను గర్వంగా చెపుతాడు. నేను వృత్తిరీత్యా కంకులు అమ్ముకునే వాడిని, ప్రవృత్తి రీత్యా ఇన్నోవేటర్‌ని అని. ఇతనికి సంబంధించిన వీడియో చూడాలనుకుంటే ఇంటర్‌నెట్ .. .. ........ లో చూడవచ్చు. ●







# జ్ఞాన యజ్ఞ ఫలితాలివిగో..... మీ గ్రామ సభ్యత్వాన్ని కొనసాగించండి

'పల్లెసృజన' చేస్తున్న జ్ఞానయజ్ఞం గురించి చేసిన విజ్ఞప్తి చూసి ఎందరో మహానుభావులు స్పందించారు. గత సంచికలో వివరించినట్లుగా దాదాపు **2000** గ్రామాలకు వీరి సౌజన్యంతో 'పల్లెసృజన' పత్రిక మీకు ఒక సంవత్సరం పాటు అందుతుంది. పత్రిక కవరుపై అతికించిన మీ చిరునామా పైన మీకు ఎంత సమయం వరకు పత్రిక అందుతుందో తెలియజేసే తేదీ వుంటుంది. ఆ తర్వాత మీకీ పత్రిక ఉపయోగకారి అనుకుంటే ముమ్ముందు మీకు అందటానికి చందాను కొనసాగించుకోగలరని కోరుతున్నాము. **-ఎడిటం**

ఈ క్రింద తెలిపిన కృష్ణా జిల్లాలోని అన్ని గ్రామాలకు **డా. చదలవాడ సుధ, నాగేశ్వర రావు** గార్ల సహృదయంతో ఇచ్చిన **సభ్యత్వం అక్టోబర్–2015 తో పూర్తి అవుతుంది.** తదుపరి పత్రిక కొరకు మీరు సభ్యత్వాకై తగిన చందాను పంపించి పత్రిక నిర్విఘ్నంగా వచ్చేట్టుగా చేసుకోగలరు.

**కృష్ణా జిల్లా:**

**ఎ. కొండూరు మండలం**

1. ఎ. కొండూరు
2. చీమలపాడు
3. గొల్లమండల
4. గోపాలపురం
5. జీలకుంట
6. కంభంపాడు
7. కోడూరు
8. క్రిష్ణారావుపాలెం
9. కుమ్మరికుంట్ల
10. మాధవరం
11. మారెపల్లి
12. పొలిశెట్టిపాడు
13. రామచంద్రాపురం
14. రేపూడి
15. రేపూడి తాండ
16. వల్లంపట్ల

**అగిరిపల్లి మండలం:**

1. అడవినెక్కలం
2. అగిరిపల్లి సిటీ
3. అమ్మవారిగూడెం
4. బొడ్డనపల్లి
5. చిన్నగిరిపల్లి
6. చొప్పరమెట్ల
7. ఈదర
8. ఏదులగూడెం
9. గొల్లగూడెం
10. కాలటూరు
11. కనశనపల్లి
12. కొమ్మూరు
13. కొత్త ఈదర
14. క్రిష్ణవరం
15. నరసింగపాలెం
16. నాగొండపల్లి
17. పిన్నమరెడ్డిపల్లి
18. పోతవరప్పాడు
19. ఎస్.ఏ. పేట
20. సగ్గూరు
21. సీతారామపురం
22. సురవరం
23. తోటపల్లి
24. వడ్లమాను
25. వట్టిగుడిపాడు

**అవనిగడ్డ మండలం:**

1. అశ్వరావుపాలెం
2. అవనిగడ్డ ససిటీ
3. ఎడ్లంక
4. మొదుమూడి
5. పులిగడ్డ
6. రామచంద్రాపురం
7. రామకోటిపురం
8. దక్షిణ చిరువోలు లంక
9. తుంగలవారిపాలెం
10. వంకనూరు

**బంటుమిల్లి మండలం:**

1. ఆముదాలపల్లి
2. అర్తమూరు
3. బంటుమిల్లి సిటీ
4. బర్రిపాడు
5. చింతుమ్మిడి
6. కారంపూడి
7. కంచడం
8. కొర్లపాడు
9. మలపరాజు గూడెం
10. మల్లపూడి
11. మల్లేశ్వరం
12. మణిమేశ్వరం
13. మూలపర్రు
14. మంజులూరు
15. నాగన్నచెరువు
16. నాగేశ్వరా రావు పేట
17. పి. రావిగుంట
18. పెద తుమ్మిడి
19. పెందుర్రు
20. రామవరపుమోడి
21. సత్తులూరు

**బాపులపాడు మండలం:**

1. అంపాపురం
2. ఆరుగొలను
3. బందారుగూడెం
4. బాపులపాడు
5. బిల్లంపల్లి
6. బొమ్మలూరు
7. చిరివాడ
8. దంతగుంట్ల
9. కాకులపాడు
10. కనుమోలు
11. కోడూరుపాడు
12. కొత్తపల్లి
13. కొయ్యూరు
14. మాడిచెర్ల
15. మల్లవల్లి
16. ఓగిరాల
17. పరికీడు
18. ఆర్.ఎ. పేట
19. రామన్నగూడెం
20. రంగన్నగూడెం
21. రేమల్లి
22. ఎస్.ఎన్.పాలెం
23. సీతారామపురం(ఎ)
24. సీతారామపురం (కె)
25. తిప్పనగుంట
26. వీరవల్లి
27. వేలేరు

**చల్లపల్లి మండలం**

1. ఆముదాల లంక
2. చల్లపల్లి
3. లక్ష్మీపురం
4. మాజేరు
5. మంగళాపురం
6. నడకుదురు
7. పాగోలు
8. పురుటిగడ్డ
9. వక్కలగడ్డ
10. వెలివోలు
11. యార్లగడ్డ

**చందర్లపాడు మండలం:**

1. బొబ్బిళ్ళపాడు
2. చందర్లపాడు సిటీ
3. చింతలపాడు
4. ఏటూరు
5. గుడిమెట్ల
6. కంద్రపాడు
7. కాసరబాద
8. కడవటికల్లు
9. కోనాయపాలెం
10. మునగలపల్లి
11. ముప్పల్ల
12. పొక్కునూరు
13. పోపూరు
14. పున్నవల్లి
15. తోటరావులపాడు
16. తుర్లపాడు
17. వెలడికొంతపాలెం
18. విభరీతలపాడు

**ఛత్రాయి మండలం:**

1. ఆరుగొలనుపేట
2. బురుగు గూడెం
3. చనుబండ
4. ఛత్రాయి సిటీ
5. చీపురుగూడెం
6. చిన్నంపేట
7. చిట్టాపూర్
8. జనార్ధనవరం
9. కోటపాడు
10. కొత్తగూడెం
11. క్రిష్ణారావుపాలెం
12. మర్లపాలెం
13. నరసింహరావుపాలెం
14. పర్వతపురం
15. పోలవరం
16. పోతనపల్లి
17. సోమవరం
18. తుమ్మగూడెం

**జి. కొండూరు మండలం**

1. అత్కూరు
2. సి. హెచ్. మాధవరం
3. చెవుటూరు
4. చిన్న నందిగూడెం
5. దుగ్గిరాలపాడు
6. జి. కొండూరు సిటీ
7. గడ్డమనుగు
8. గంగినేనిపాలెం
9. గుర్రాజు పాలెం
10. హెచ్. ముత్యాలంపాడు
11. కందులపాడు
12. కట్టుబండిపాలెం
13. కోడూరు

14. కౌలూరు
15. కుంటముక్కల
16. పినపాక
17. సున్నంపాడు
18. తెల్లదేవరపాడు
19. వెలగలేరు
20. వెల్లటూరు
21. వెంకటాపురం

**గంపలగూడెం మండలం:**
1. అంబిరెడ్డిగూడెం
2. ఆముదాల లంక
3. అర్లపాడు
4. చింతలనర్వ
5. దుండిరాలపాడు
6. గాదెవారిగూడెం
7. గంపలగూడెం సిటీ
8. గోసవీడు
9. గుల్లంపూడి
10. కనుమూరు
11. కొనిజెర్ల
12. కొత్తపల్లి
13. లింగాల
14. మేడూరు
15. నెమలి
16. పెదకొమెర
17. పెనుగొలను
18. రాజవరం
19. సత్యాలపాడు
20. సొబ్బల
21. తునికిపాడు
22. ఉమ్మద్దెవారపల్లి
23. ఉట్కూరు
24. వినగడప

**గన్నవరం మండలం:**
1. అజ్జంపూడి
2. అల్లాపురం
3. బి.జి.గూడెం
4. బుద్ధవరం
5. బూతుమిల్లిపాడు
6. చిక్కవరం
7. చిన్నవూటపల్లి
8. గన్నవరం సిటీ
9. గొల్లనపల్లి
10. గోపవరపుగూడెం
11. జక్కులనెక్కలం
12. కేసరపల్లి
13. కొండపావులూరు
14. కొత్తగూడెం
15. మాదాలవారి గూడెం
16. ముస్తాబాద్
17. పురుషోత్తపట్నం
18. సవరగూడెం
19. సూరంపల్లి
20. టెంపలి
21. వీరపనేనిగూడెం

**ఘంటసాల మండలం:**
1. అచ్చంపాలెం
2. చిలకలపూడి
3. చిన్నకల్లెపల్లి
4. చిట్టూరు
5. చితురుపు
6. దాలిపర్రు
7. దేవేంద్రకోట
8. ఘంటసాల సిటీ
9. ఘంటసాలపాలెం
10. గోగినేనిపాలెం
11. కొడాలి
12. కొత్తపల్లి
13. లంకపల్లి
14. మల్లంపల్లి
15. పాపవినాశనం
16. పుషడం
17. శ్రీకాకుళం
18. తాడేపల్లి
19. తెలుగురావుపాలెం
20. వి. రుద్రవరం
21. వేములపల్లి
22. ఎండకుదురు

**గుడివాడ మండలం:**
1. బిళ్ళపాడు
2. బొమ్ములూరు
3. చిరిచింతల
4. చౌటపల్లి
5. దొండపాడు
6. గుంతకోడూరు
7. కలవపూడి అగ్రహారం
8. లింగవరం
9. మల్లయ్యపాలెం
10. మోటూరు
11. నూజెల్ల
12. పరనాస
13. రామన్నపూడి
14. సీపూడి
15. సేరిదింటకుర్రు
16. సేరిగొల్వేపల్లి
17. సేరివేల్పూరు
18. సిద్ధాంతం
19. సైదెపూడి
20. తట్టివర్రు
21. వలివర్తిపాడు

**గుడ్లవల్లేరు మండలం:**
1. అంగలేరు
2. చంద్రాల
3. చిన్నగొన్నూరు
4. చిత్రం
5. దోకిపర్రు
6. గాదెపూడి
7. గుడ్లవల్లేరు సిటీ
8. కట్టవానిచెరువు
9. కౌతవరం
10. కూచికాయలపూడి
11. కూరాడ
12. మామిడికొల్ల
13. పెంజేంద్ర
14. పొలిమెట్ల
15. పురిటిపట్టు
16. సేరిదగ్గుమిల్లి
17. సేరికల్వపూడి
18. వడ్లమన్నాడు
19. వేమవరం
20. వెనుతూరుమిల్లి
21. విన్నకోట
22. ఉలువలపూడి

**గూడూరు మండలం:**
1. ఆకులమన్నాడు
2. ఆకుమర్రు
3. చిట్టిగూడెం
4. గంగ్రం
5. గూడూరు సిటీ
6. గురిజెపల్లి
7. ఈడుగుల్లపల్లి
8. జక్కంచెర్ల
9. కలపటం
10. కంచకోడూరు
11. వెంకటవ
12. కప్పలదొడ్డి
13. కోకనారాయణపాలెం
14. లేళ్ళగరువు
15. మద్దిపట్ల
16. మల్లవోలు
17. ముక్కోలు
18. నారికేడలవారిపాలెం
19. పినగూడూరు
20. పోలవరం
21. పోసినవారిపాలెం
22. రామన్నపేట
23. రామానుజవార్తలపల్లి
24. రామరాజుపాలెం
25. రాయవరం
26. తరకటూరు
27. తుమ్మలపాలెం

**ఇబ్రహీంపట్నం మండలం:**
1. చిలుకూరు
2. దాములూరు
3. ఎలప్రోలు
4. గుంటుపల్లి
5. ఇబ్రహీంపట్నం
6. జూపూడి
7. కంచవరం
8. కేతనకొండ
9. కొండపల్లి
10. కోటికాలపూడి
11. మూలపాడు
12. తుమ్మలపాలెం

**జగ్గయ్యపేట మండలం:**
1. అన్నవరం
2. అనుమంచిపల్లి
3. బలుసుపాడు
4. బండిపాలెం
5. బుదవాడ
6. చిల్లకల్లు
7. డి.పి. తాండ
8. గండ్రాయి
9. గౌరవరం
10. జయంతిపురం
11. కె. అగ్రహారం
12. మల్కాపురం
13. ముక్తేశ్వరాపురం
14. పోచంపల్లి
15 షేర్ మహమ్మద్‌పేట
16. తక్కెల్లపాడు
17. వేదాద్రి

**కైకలూరు మండలం:**
1. అచ్చవరం
2. ఆలపాడు
3. ఆటపాక
4. భుజబలపట్నం
5. చట్కాయి
6. దొడ్డిపట్ల
7. గోనెపాడు
8. గోపవరం
9. గుమ్మల్లపాడు
10. కైకలూరు
11. కొట్టాడ
12. సర్నాయిపాలెం
13. పల్లెవాడ
14. పందిరిపల్లిగూడెం
15. పెంచికలమర్రు
16. రాచపట్నం
17. రామవరం
18. సీతనపల్లి
19. శృంగవరప్పాడు
20. శ్యామలాంబపురం
21. తామరకొల్లు
22. వాదర్లపాడు
23. వరాహపట్నం
24. వేమవరప్పాడు
25. వింజారం

**కలిదిండి మండలం:**
1. అమరావతి
2. అవకూరు
3. బాస్కరావుపేట
4. చిన్నతాడినాడ
5. గోపాలపురం
6. గురువాయిపాలెం
7. కలిదిండి
8. కల్లపాలెం
9. కొండంగి
10. కొండూరు
11. కోరుకొల్లు
12. కొచ్చర్ల
13. లోడిదలంక
14. మట్టగుంట
15. మూల ఉప్పరగూడెం
16. పడమటిపాలెం

17. పెదలంక
18. పోతుమర్రు
19 ఎన్ ఆర్ వి . అగ్రహారం
20. సానరుద్రవరం
21. సంతోష్‌పురం
22. తాడినాడ
23. వెంకటాపురం

**కంచికచెర్ల మండలం:**

1. బత్తినపాడు
2. చెవిటికల్లు
3. గండేపల్లి
4. గని ఆత్కూరు
5. గొట్టుముక్కల
6. కంచికచెర్ల
7. కీసర
8. కొత్తపేట
9. కునికినపాడు
10. మొగులూరు
11. మున్నలూరు
12. పరిటాల
13. పెండ్యాల
14. పెరకలపాడు
15. యస్. అమరవరం
16. వేములపల్లి

**కంకిపాడు మండలం:**

1. చలివేంద్రపల్లి
2. దవులూరు
3. ఈడుపుగల్లు
4.గోడవర్రు
5. గొల్లగూడెం
6. జగన్నాథపురం
7. కందలంపాడు
8. కంకిపాడు
9. కాసరనేనివారి పాలెం
10. కోలవెన్ను
11. కుందేరు
12. మద్దూరు
13. మంతెన
14. మారేడుమాక
15. నెప్పలి
16. ప్రొద్దుటూరు
17. పునాదిపాడు
18. తెన్నేరు
19. ఉప్పలూరు
20. వేల్పూరు

**కోడూరు మండలం:**

1. హంసలదీవి
2. జయపురం
3. కోడూరు
4. లింగారెడ్డిపాలెం
5. మాచవరం
6. మండపాకల
7. పిట్లలంక
8. పోటుమీద
9. రామక్రిష్ణాపురం
10. సలీంపాలెం
11. ఉల్లిపాలెం
12. వి. కొత్తపాలెం
13. విశ్వనాథపల్లి

**కృత్తివెన్ను మండలం:**

1.చెరుకుమిల్లి
2. చినగొల్లపాలెం
3. చినపండ్రాక
4. గరిసెపూడి
5. ఇంతేరు
6. కోమల్లపూడి
7. కృత్తివెన్ను
8. లక్ష్మీపురం
9. మట్లం
10. మునిపెడ
11. నీలుపూడి
12. నిడమర్రు
13. పడతడిక
14. పల్లిపాలెం
15. సీతనపల్లి
16. ఎండపల్లి

**మచిలీపట్నం మండలం:**

1. అరిసెపల్లి
2. భోగిరెడ్డిపల్లి
3. బొర్రపోతుపాలెం
4. బుద్దలపాలెం
5. చిన్న కారగ్రహారం
6. చిన్నాపురం
7. చిరివెళ్ళపాలెం
8. గారలదిబ్బ
9. గోకవరం
10. గొల్లపాలెం
11. గోపువానిపాలెం
12. గుండుపాలెం
13. కెపిటి. పాలెం
14. కానూరు
15. కారగ్రహారం
16. కోన
17. మంగినపూడి
18. మేకవానిపాలెం
19. నేలకుర్రు
20. పల్లితుమ్మలపాలెం
21. పెదపట్నం
22. పేదయదర
23. పోలటితిపాడు
24. పోతెపల్లి
25. పోతురెడ్డిపాలెం
26. పొట్లపాలెం
27. రుద్రవరం
28. ఎస్.ఎన్. గొల్లపాలెం
29. సీతారాంపురం
30. సుల్తానగ్రహారం
31. తల్లపాలెం
32. తపసిపూడి
33. తుమ్మలచెరువు
34. వేదపాలెం

**మండవల్లి మండలం:**

1. అలినగరం
2. అప్పాపురం
3. అయ్యవారి రుద్రవరం
4. భైరవపట్నం
5. చావలిపాడు
6. చింతలపూడి
7. చింతపాడు
8. గన్నవరం
9. లింగిలిపాక లంక
10. కనుకొల్లు
11. కొర్లపాడు
12. కొవ్వాడలంక
13. లింగాల
14. లకుమూడి
15. మండవల్లి
16. మణుగునూరు
17. మఖశకల్వపూడి
18. ముడుతల్లపాడు
19. నందిగామలంక
20. నుచ్చుమిల్లి
21. పసలపూడి
22. పెనుమాకలంక
23. పెరికిగూడెం
24. ప్రత్తిపాడు
25. పూలపర్రు
26. పుట్లచెరువు
27. శింగనపూడి
28. తక్కెల్లపాడు
29. ఉనికిలి

**మోపిదేవి మండలం:**

1. బొబ్బర్లంక
2. కె. కొత్తపాలెం
3. కొక్కిలిగడ్డ
4. కోసూరువారిపాలెం
5. మల్లెమర్తిలంక
6. మెరకనపల్లి
7. మోపిదేవి
8. మోపిదేవిలంక
9. నాగాయితిప్ప
10. నార్త్ చిరువోలు లంక
11. పెదకల్లెపల్లి
12. పెదప్రోలు
13. వెంకటాపురం

**మొవ్వ మండలం:**

1. అవురుపూడి
2. అయ్యంకి
3. బార్లపూడి
4. బట్లపెనమర్రు
5. చినముత్తెవి
6. గూడపాడు
7. కాజ
8. కొండవరం
9. కోసూరు
10. కూచిపూడి
11. మంత్రిపాలెం
12. మొవ్వ
13. మొవ్వపాలెం
14. నిడుమోలు
15. పెదరాయుడుతోట
16. పాలంకిపాడు
17. పెదముత్తెవి
18. పెదపూడి
19. పెదసానగల్లు
20. వేములమాడ
21. ఎద్దనపూడి

**ముదినేపల్లి మండలం:**

1. అల్లూరు
2. బొమ్మినంపాడు
3. చేవూరు
4. చిగురుకోట
5. చిన్నపాలపర్రు
6. చిన్నకామనపూడి
7.డాకారం
8. దేవపూడి
9. ఈడెపల్లి
10. గురజ
11. కాకరవాడ
12. కోడూరు
13. కోమర్రు
14. కొర్రగుంటపాలెం
15. ముదినేపల్లి
16. ములకలపల్లి
17. పెద్దగొన్నూరు
18. పెదకామనపూడి
19. పెదపాలపర్రు
20. పెనుమల్లి
21. పేరూరు
22. పెయ్యేరు
23. ప్రొద్దువాక
24. సంకర్షణాపురం
25. శింగరాయపాలెం
26. శ్రీహరిపురం
27. వి. రావిగుట్ట
28. వాడాలి
29. వాడవల్లి
30. వనుదూరు
31. వియవాక
32. వటుకూరు

**ముసునూరు మండలం:**

1. అక్కిరెడ్డిగూడెం
2. బలివె
3. చెక్కపల్లి
4. చిల్లబోయినపల్లి
5. చింతలవల్లి
6. గోపవరం
7. గుల్లపూడి
8. కత్రెనిపాడు
9. కోర్లగుట్ట
10. లోపూడి
11. మూసునూరు
12. రామనక్కపేట
13. సూరెపల్లి

14. వలసపల్లి
15. వెల్పుచెర్ల
16. యెల్లాపురం

**మైలవరం మండలం:**

1. చంద్రగూడెం
2. చంద్రాల
3. గణపవరం
4. కీర్తిరాయణి
5. మొర్సుమిల్లి
6. మైరవరం
7. పొందుగాల
8. పుల్లూరు
9. తొలుకోడు
10. వెల్వాడం

**నాగాయలంక మండలం:**

1. బావదేవరపల్లి
2. చోడవరం
3. ఎదురుమొండి
4. ఎలిచింట్లదిబ్బ
5. ఏటిమొగ
6. గణపేశ్వరం
7. గుల్లలమోడ
8. కమ్మనమోలు
9. మర్రిపాలెం
10. నాచుగుంట
11. నాగాయలంక
12. నాలి
13. నాగాయిగడ్డ
14. పర్రాచివార
15. పెదకమ్మవారిపాలెం
16. పెదపాలెం
17. రేమలవారిపాలెం
18. సంఘమేశ్వరం
19. సోర్లగొంది
20. టి. కొత్తపాలెం
21. తెలగడవీధి
22. వక్కపట్లవారిపాలెం

**నందిగామ మండలం:**

1. అడవిరావులపాడు
2. అంబరుపేట
3. చందాపురం
4. దాములూరు
5. గొల్లమూడి
6. ఐతవరం
7. జొన్నలగడ్డ
8. కమ్మవారిపాలెం
9. కంచెర్ల
10. కేతవీరునిపాడు
11. కొంటమాత్మకూరు
12. కొండూరు
13. లింగాలపాడు
14. మంగల్లు
15. మంగచెర్ల
16. నందిగామ
17. పల్లగిరి
18. పెద్దవరం
19. రాఘవాపురం
20. రామిరెడ్డిపల్లి
21. రుద్రవరం
22. సోమవారం
23. తక్కెల్లపాడు
24. తొర్రగూడిపాడు

**నందివాడ మండలం:**

1. అనమనపూడి
2. అరిపిరాల
3. చేదుర్తిపాడు
4. చిన్నలింగాల
5. దండిగనపూడి
6. గండెపూడి
7. ఐలపర్రు
8. జనార్ధనపురం
9. కుదరవల్లి
10. నందివాడ
11. ఒడ్డులమెరక
12. పెదలింగాల
13. పెద్దవిరివాడ
14. పోలుకొండ
15. పొనుకుమాడు
16. పుట్టగుంట
17. రామాపురం
18. రుద్రపాక
19. శంకరంపాడు
20. తమిరిస
21. తుమ్మలపల్లి
22. వెన్ననపూడి

**నూజివీడు మండలం:**

1. అన్నవరం
2. బుట్టులవారిగూడెం
3. బొరవంచ
4. దేవరగట్టు
5. దిగవల్లి
6. గొల్లపల్లి
7. హనుమంతులగూడెం
8. జంగంగూడెం
9. ఎం.ఎన్. పాలెం
10. మర్రిబందం
11. మీర్జాపురం
12. మిట్టగూడెం
13. మోర్సపూడి
14. ముక్కొల్లుపాడు
15. పల్లెర్లమూడి
16. పాతరావిచెర్ల
17. పొలసనపల్లి
18. పోతురెడ్డిపల్లి
19. రామన్నగూడెం
20. రావిచెర్ల
21. సీతారామపురం
22. సిద్ధార్థనగర్
23. సుంకొల్లు
24. తుక్కులూరు
25. తూర్పుదిగవల్లి
26. వెంకటాయపాలెం
27. యనమడల

**పామర్రు మండలం:**

1. అడ్డాడ
2. బల్లిపర్రు
3. ఐనంపూడి
4. జుజ్జవరం
5. కనుమూరు
6. కాపవరం
7. కొమరవోలు
8. కొండిపర్రు
9. కొరిమెర్ల
10. కురుమద్దాలి
11. నిభనుపూడి
12. నిమ్మకూరు
13. నిమ్మలూరు
14. పామర్రు
15. పశుమర్రు
16. పెదమద్దాలి
17. పోలవరం
18. ప్రాకర్ల
19. రాపర్ల
20. రిమ్మనపూడి
21. ఉంద్రపూడి
22. ఉర్తూరు
23. ఎలకుర్రు
24. జమ్మిదగ్గుమిల్లి
25. జమ్మిగొల్వెపల్లి

**పామిడిముక్కల మండలం:**

1. అగినపర్రు
2. అలినాకిపాలెం
3. అమీనాపురం
4. చోరగూడి
5. గోపవానిపాలెం
6. గురజాడ
7. హనుమంతాపురం
8. ఐనంపూడి
9. ఐనాపూరు
10. కపిలేశ్వరపురం
11. క్రిష్ణాపురం
12. కూడేరు
13. లంకపల్లి
14. మామిల్లపల్లి
15. మంతాడ
16. మర్రివాడ
17. మేడూరు
18. ముళ్ళపూడి
19. పామిడిముక్కల
20. పాతలంక
21. పెనుమత్స
22. శ్రీరంగాపురం
23. తాడంకి
24. వీరంకి
25. వెలుపూరు

**పెడన మండలం:**

1. అచ్చయ్యవారిపాలెం
2. బల్లిపర్రు
3. చెన్నూరు
4. చేవేంద్ర
5. చోడవరం
6. గురివిందగుంట
7. జింజేరు
8. కాకర్లమూడి
9. కమలాపురం
10. కొంగంచెర్ల
11. కొంకెపూడి
12. కొప్పల్లి
13. కూడూరు
14. లంకలకాలవగట్టు
15. మేడాక
16. ముచ్చెర్ల
17. నడుపూరు
18. నందమూరు
19. నందిగామ
20. నేలకొండపల్లి
21. పెనుమల్లి
22. పుల్లపాడు
23. శేరివార్తలపల్లి
24. ఉరివి

**పెదపారుపూడి మండలం:**

1. అప్పికట్ల
2. భూషణగుల్ల
3. చినపారుపూడి
4. దోసపాడు
5. ఏదులమద్దాలి
6. గురువిందగుంట
7. జమిడినాటకుర్రు
8. జువ్వనపూడి
9. కొర్నిపాడు
10. మహేశ్వరపురం
11. మోపర్రు
12. నాగాపురం
13. పాములపాడు
14. పెదపారుపూడి
15. రావులపాడు
16. వానపాముల
17. వెంట్రప్రగడ
18. వింజరంపాడు
19. యాలమర్రు

**పెనమలూరు మండలం:**

1. చోడవరం
2. ఎనమలకుదురు
3. గంగూరు
4. గోశాల
5. కానేరు
6. పెదపులిపాక
7. పెనమలూరు
8. పోరంకి
9. తాడిగడప
10. వెనుకూరు

**పెనుగంచిప్రోలు మండలం:**

1. అనిగడ్లపాడు
2. గుమ్మడిదుర్రు

3. కొల్లికుల్ల
4. కొనకంచి
5. లింగగూడెం
6. ముచింతల
7. మండ్లపాడు
8. నవాబ్‌పేట
9. పెనుగంచిప్రోలు
10. శనగపాడు
11. శివపురం
12. సుబ్బయ్యగూడెం
13. తోటచెర్ల
1 4
వెంగనాయకునిపాలెం
15. వెంకటాపురం

**రెడ్డిగూడెం మండలం:**

1. అన్నెరావుపేట
2. కుడప
3. కూనపరాజుపర్వ
4. ముద్దులపర్వ
5. ముచినపల్లి
6. నాగులూరు
7. నారుకల్లపాడు
8. పాతనాగులూరు
9. రంగాపురం
10. రెడ్డిగూడెం
11. రుద్రవరం

**తోట్లవల్లూరు మండలం:**

1. భద్రిరాజపురం
2. బొడ్డపాడు
3. చాగంటిపాడు
4. చినపులిపాక
5. దేవరపల్లి
6. గరికపర్రు
7. గురివిందపల్లి
8. ఇల్లూరు
9. కనకవాలి
10. కుమ్మమూరు
11. పాముల్లంక
12. పెనమకూరు
13. రొయ్యలూరు
14. తోట్లవల్లూరు
15. వల్లూరుపాలెం
16. యాకమూరు

**తిరువూరు మండలం:**

1. అక్కపాలెం
2. ఆంజనేయపురం
3. చింతలపాడు
4. చిట్టేల
5. చౌటపల్లి
6. ఎరుకపాడు
7. జి. కొత్తూరు
8. గంగుగపాడు
9. కాకర్ల
10. కోకిలంపాడు
11. కొమిరెడ్డిపల్లి
12. లక్ష్మీపురం
13. మల్లెల
14. మునుకుల్ల
15. మస్తికుంట్ల
16. పెద్దవరం
17. రోలుపాడి
18. తిరువూరు
19. వామకుంట్ల
20. వావిలాల
21. ఎర్రమాడు

**ఉంగుటూరు మండలం:**

1. ఆముదాలపల్లి
2. అత్కూరు
3. బోకినాల
4. చాగంటిపాడు
5. చికనాల
6. ఎలుకపాడు
7. గారపాడు
8. ఇందుపల్లి
9. కొయ్యగురుపాడు
10. లంకపల్లి
11. మధిరపాడు
12. మణికొండ
13. ముక్కపాడు
14. నాగవరపాడు
15. నందమూరు
16. నారాయణరావుపేట
17. పెదఊటపల్లి
18. పొనుకుమాడు
19. పొట్టిపాడు
20. తరిగొప్పుల
21. తెలప్రోలు
22. తుట్టగుంట
23. ఉంగుటూరు
24. వెలధిపాడు
25. వెలినూతల
26. వేమండ
27. వేంపాడు

**వాత్సవాయి మండలం:**

1. అల్లూరుపాడు
2. భీమవరం
3. చినమోదుగుపల్లి
4. చిట్యాల
5. దొబ్బాకుపల్లి
6. దేచుపాలెం
7. గోపినేనిపాలెం
8. ఇందుగపల్లి
9. కాకరవాయి
10. కన్నెవీడు
11. కంభంపాడు
12. లింగాల
13. మాచినేనిపాలెం
14. మక్కపేట
15. మంగొల్లు
16. పెదమోదుగుపల్లి
17పెంట్యాలవారి గూడెం
18. పోచవరం
19. పోలంపల్లి
20. శింగవరం
21. తాళ్ళూరు
22. వాత్సవాయి
23. వేమవరం
24. వేములనర్వ

**వీరుల్లపాడు మండలం:**

1. అల్లూరు
2. బోధవాడ
3. చట్టన్నవరం
4. చెన్నారావుపాలెం
5. చౌటపల్లి
6. దాచవరం
7. దొడ్డదేవరపాడు
8. గోకరాజుపాలెఐం
9. గూడెఐం
10. జగన్నాథపురం
11. జమ్మవరం
12. జయంతి
13. జుజ్జూరు
14. కొణతలపల్లి
15. నందలూరు
16. నర్శింహరావుపాలెం
17. పెద్దాపురం
18. పొన్నవరం
19. తాటిగుమ్మి
20. వి. అన్నవరం
21. వీరుల్లపాడు
22. వెల్లంకి

**విజయవాడ రూరల్ మం.**

1. అంబాపురం
2. ఎనికెపాడు
3. గొల్లపూడి
4. గూడవల్లి
5. జక్కంపూడి
6. కె. తాడేపల్లి
7. నిడదమానేరు
8. నున్న
9. పి. నైనవరం
10. పైదురుపాడు
11. పాతపాడు
12. ప్రసాదంపాడు
13. రామవరప్పాడు
14. రాయనపాడు

**విస్సన్నపేట మండలం:**

1. చంద్రుపట్ల
2. కలగర
3. కొండపర్వ
4. కొర్లమండ
5. మారెమండ
6. నర్సాపురం
7. పూత్రెల
8. తాటకుంట్ల
9. తెల్లదేవరపల్లి
10. వేమిరెడ్డిపల్లి
11. విస్సన్నపేట

**ఉయ్యూరు మండలం:**

1. ఆకునూరు
2. బొల్లపాడు
3. చిన్న ఓగిరాల
4. గండిగుంట
5. జాబర్లపూడి
6. కడవకొల్లు
7. కలవపాముల
8. కాటూరు
9. ముదునూరు
10. పెద్ద ఓగిరాల
11. సాయిపురం
12. ఉయ్యూరు

## గమనిక

మీ గ్రామాల చందాను ఇకపై మీరే కొనసాగించుకుని పల్లెసృజన ద్వారా మీ గ్రామానికి అవసరమైన జ్ఞానాన్ని స్వీకరించి గ్రామీణులందరూ సుఖసంతోషాలతో మీ కార్యకలాపాలను చేసుకుంటారని ఆశిస్తున్నాము. మీ గ్రామానికి వస్తున్న 'పల్లెసృజన' పత్రిక ఎల్లప్పుడూ మీకు ఉపయోగమైన పత్రికగానే తీర్చి దిద్దేందుకు మా ప్రయత్నం ఎల్లప్పుడూ కొనసాగుతుంది. ఇంకా ఎవరైనా మీకు తెలిసిన వారు ఈ పత్రిక చందాదారులుగా చేరేందుకు సహకరించండి. జ్ఞానయజ్ఞానికి చేయూతనివ్వండి. సభ్యత్వ వివరాలు పత్రిక చివరి కవర్ పేజిలో ప్రచురించబడింది. **- ఎడిటర్**







# చంద్రశేఖర్ గారి 'శ్రీతైలం'ను పరాకాష్ఠకు చేర్చిన 'పల్లెసృజన'

'పల్లెసృజన' పాఠకులకి చిత్తూరు జిల్లా తొట్టంబేడు మండలం లోని 'కారాకొల్లు' గ్రామవాసులైన చంద్రశేఖరు, వారి మిత్ర బృందం సంయుక్త కృషి ఫలితం 'శ్రీతైలం' బాగా గుర్తుండే వుంటుంది. 2006వ సంవత్సరంలో చంద్రశేఖరు గారిని మొదటిసారి 'పల్లెసృజన' ప్రారంభమైన రెండవ సంచికలో పాఠకులకి పరిచయం చేస్తూ "దోమల నిర్మూలనలో కారాకొల్లు గ్రామ యువకుల విశేష కృషి" పేరుతో కథనాన్ని ప్రచురించడం జరిగింది. 'విజ్ఞాన శాస్త్ర రహస్యాల ఆవిష్కరణ అనేది మాయ కాదు, మంత్రం కాదు, అబ్రకదబ్ర అంటూ అరచేతిలో అద్భుతాల్ని ప్రదర్శించే ఇంద్రజాలం అంతకన్నా కాదు. ప్రతి ఆవిష్కరణ వెనుక ఓ కృషి, కొన్నేళ్ళ నిరంతర శ్రమ దాగివుంటుంది.....' అంటూ వ్రాశాం. ప్రారంభ దశలో కేవలం స్థానికంగా వున్న దోమల బాధనుండి నివారణ కలిగించటానికే అన్న చిన్న ఉద్దేశ్యంతో ప్రారంభించబడ్డ చంద్రశేఖర్ గారి కృషి ఈరోజు ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా (త్వరలో ఇతర రాష్ట్రాల్లో కూడా) భారీ స్థాయిలో మార్కెటింగ్ చేయడం వెనుక ఎంతో కృషి, ఎన్నో బాధలు, ఎంతో శ్రమ దాగివుంది.

'పల్లెసృజన'కి ఆనందం కలిగించే విషయం ఏమిటంటే చంద్రశేఖర్ గారు 'శ్రీతైలం' రూపొందించేటపుడు వివిధ దశలలో ఆయన కృషికి చేదోడుగా వుండగలిగాం. ఆయన వివిధ మూలికా రసాలను రకరకాల పాళ్ళలో, సాంద్రతలలో, వివిధ గాఢతలతో అనేకసార్లు ప్రయోగాలు చేసి ఇది కేవలం 'దోమల నివారణ'కే కాకుండా వాటిని సమూలంగా నిర్మూలించటానికి దోమల లార్వాపై కూడా పని చేస్తుందని, అంతేకాక దానిని గాయాలకు, కురుపులకు, అన్ని రకాల చర్మ వ్యాధులకి కూడా అమోఘంగా పని చేయడమే కాకుండా, క్రిమి సంహారక మందుగా, కలుపుని నాశనం చేయటానికి కూడా శ్రీతైలం పనికి వస్తుందని నిరూపించడం జరిగింది. ఈ క్రమం అంతా ఒక్కరోజులో జరిగింది కాదు. 2006లో ఆయన ప్రారంభించిన ఈ పరిశోధనలు 'పల్లెసృజన', అహమ్మదాబాద్ లోని ఎన్.ఐ.ఎఫ్. వారి దృష్టికి తీసుకు రాగా, వారు అనేక రకాల పరీక్షలు నిర్వహించిన తర్వాత ఈ ప్రయత్నానికి ఆర్థిక సహాయం చేయటానికి ముందుకు వచ్చారు. ఆ ఆర్థిక సహాయాన్ని 'పల్లెసృజన' ద్వారా చంద్రశేఖర్ గారికి అందజేయటం జరిగింది. ఈ పరిశోధనల క్రమంలో శ్రీతైలాన్ని హైదరాబాద్ లోని ప్రతిష్ఠాకరమైన పరిశోధనా సంస్థ సి.సి.యం.బి. వారి దృష్టికి తీసుకు వెళ్ళింది 'పల్లెసృజన'. వారు దీనిలో చాలా మంచి గుణాలున్నాయని, క్యాన్సర్ నివారించే లక్షణాలు కూడా ఇందులో వున్నాయని, దీనిపైన ఇంకా అనేక పరిశోధనలు చేపడతామని చెప్పారు. చంద్రశేఖర్ గారి కృషికి భారత రాష్ట్రపతి పురస్కారం రావటంలో కూడా 'పల్లెసృజన' చేదోడుగా

నిలిచింది.

ఏదో చిన్నగా ఒక మారుమూల గ్రామంలో ఒక స్థానిక సమస్య నివారణకి పరిష్కారం కనుగొనటానికని ప్రారంభించిన 'శ్రీతైలం' ప్రయాణం ఇప్పుడు (ప్రస్తుతం) రాష్ట్ర వ్యాప్తంగా మార్కెటింగ్ చేసే దశకు చేరుకోవటం వెనక 'పల్లెసృజన'కి సంబంధించిన ప్రతి స్వచ్ఛంద కార్యకర్త కృషి వుండటం మనందరికీ గర్వకారణమే. మొదట్లో శ్రీతైలాన్ని ప్రజలకి పరిచయం చేస్తూ ఇది పల్లెసృజన వేస్తున్న మొదటి అడుగు అన్నాం. ఇప్పుడు శ్రీతైలం విశేష ప్రజాదరణ పొందటానికి దానిని విస్తార మార్కెట్లో విడుదల చేయటం అన్నది మేము 'పల్లెసృజన' ప్రయాణంలో ఆఖరి మెట్టు ఎక్కినట్లుగా భావిస్తున్నాం.

ఇలా ఎన్నో ఇన్నోవేషన్లకను పల్లెసృజన విఫణి వీధిలోకి తీసుకు రావాల్సి వుంది. ఈ నిరంతర ప్రయాణలో 'పల్లెసృజన' కార్యకర్తలు అందరూ ద్విగుణీకృత ఉత్సాహంతో పాలు పంచుకోవటానికి సిద్ధంగా వున్నారు. ఇక శ్రీతైలం మార్కెట్లో విడుదల చేసినప్పటి వివరాలు మీముందు ఉంచుతున్నాం.

ఎంతో ఘనంగా తిరుపతి లోని 'గ్రాండ్ రిడ్జ్' హోటల్‌లో అట్టహాసంగా విడుదల అయిందంటే దానికి పల్లెసృజన కృషితో పాటు, ధన్వంతరి ఆయుర్వేద సంస్థ నిర్వాహకులు శ్రీ యస్.సి.వి. దిలీప్ గారి ప్రోద్బలం ఎంతో ఉంది. ఆయన ఆధ్వర్యంలోనే 'శ్రీతైలం' మార్కెట్‌లోకి విడుదల కావడం జరిగింది. విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అతిథులుగా 'పల్లెసృజన' సంస్థ అధ్యక్షులు, ఎన్.ఐ.ఎఫ్. కో–ఆర్డినేటర్ బ్రిగేడియర్ పోగుల గణేశం, ప్రముఖ సినీ నటులు గొల్లపూడి మారుతీరావు, చంద్రమోహన్ గార్లతో పాటు, శ్రీకాళహస్తి శాసన సభ్యులు





శ్రీ యస్.సి.వి.యు. నాయుడు, ధన్వంతరి ఆయుర్వేద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ యస్.సి.వి. దిలీప్, ఆధ్యాత్మికవేత్త శ్రీ చంద్రశేఖర స్వామి, పల్లెసృజన ఉపాధ్యక్షులు శ్రీ శ్రీకర్ గారు క్రియేటివ్ మైండ్స్ అధినేత శ్రీ దుర్గాప్రసాద్ మరియు ఆంధ్రజ్యోతి పత్రిక సౌత్‌జోన్ ఎడిటరల్ శ్రీ ఆర్.యం. ఉమా మహేశ్వర రావు తదితరులు హాజరయ్యారు.

శ్రీ గొల్లపూడి మారుతీరావు మాట్లాడుతూ "తన మోకాళ్ళ నొప్పులు ఈ శ్రీతైలం వలన తగ్గాయని, ఇది అద్భుతంగా పని చేస్తున్నది" అని తెలిపుతూ శ్రీతైలం సృష్టికర్తలను మనస్ఫూర్తిగా అభినందించారు. అతిథులు అందరూ శ్రీతైలం 'పల్లెసృజన' ద్వారా ప్రజల్లోకి వచ్చిన తర్వాతే ఇప్పుడు విస్తృత మార్కెట్‌లోకి రావటం శుభ పరిణామమని చెప్తూ చంద్రశేఖర్ గారిని, మార్కెటింగ్ చేస్తున్న ధన్వంతరి సంస్థను, దీనికి మూల కారణమైన 'పల్లెసృజన' అధ్యక్షులు బ్రిగేడియర్ గణేశం గారిని అభినందించారు. శ్రీతైలం ప్రజల్లో విశేష్ ఆదరణ పొందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

శ్రీతైలంను ఎక్కువ మంది ప్రజలకి అందుబాటులో వుంచేలా విస్తృతంగా మార్కెటింగ్ చేపట్టిన ధన్వంతరి ఆయుర్వేద సంస్థ వారికి ధన్యవాదాల తెలియజేశారు బ్రిగేడియర్ గణేశం. 'పల్లెసృజన' గ్రామీణ ఇన్నోవేషన్లను ప్రజల దాకా తీసుకు వెళ్ళే తమ కృషిలో ప్రప్రథమంగా శ్రీతైలాన్ని విఫణి వీధిలోకి తీసుకువచ్చి ఆఖరి మెట్టు ఎక్కించడం ఒక గమ్యాన్ని సాధించినట్టుగా భావిస్తున్నామని అన్నారు. మిగతా ఇన్నోవేషన్లను కూడా చకచకా ఈ పరాకాష్ఠ స్థాయికి తీసుకు రావటానికి పల్లెసృజన ఉత్సాహంగా పని చేస్తోందని తెలియజేశారు. ●

# సురపాలకృత వృక్షాయుర్వేద సంగ్రహం

చతుర్వేదాలకి అనుబంధంగా నాలుగు ఉప వేదాలని చెప్పారు. 1. ఆయుర్వేదము (వైద్య శాస్త్రం), 2. ధనుర్వేదము (శస్త్రాస్త్ర మరియు ససజనీతి శాస్త్రం), 3. గాంధార వేదం (గాన శాస్త్రం), 4. అర్థ వేదం (కళలు, రాజకీయ, ఆర్థిక, వ్యవసాయ, గోరక్షణ, వ్యాపార విషయముల శాస్త్రము).

ఆయుర్వేదం జీవరాసుల ఆరోగ్యానికి సంబంధించి నది. వాటిని శరీంద్రియ, నిరీంద్రియాలుగా విభజించారు. మొక్కలకి ఇంద్రియ జ్ఞానం లేదనే భావన ఉండేది. కానీ సారూప్యంగా అవి ఎండకి ఎండిపోతాయి (పూలు), ఆకులు రాలిపోతాయి, బెరడు ఎండిపోతుంది కనుక వాటికీ స్పర్శ జ్ఞానం ఉందని, గాలికి, నిప్పుకి, ఉరుములకి అవి స్పందిస్తాయి కనుక వాటికీ ధ్వనిజ్ఞానం ఉందని, వివిధ వాసనలతో చికిత్స చేస్తే అవి స్పందిస్తాయి కనుక వాటికి వాసన జ్ఞానం ఉందని, కలుషితమైన నీరు వేళ్ళద్వారా తీసుకుంటే వాడిపోతాయి కనుక వాటికీ రుచి తెలుసునని, పంచభూతాల ప్రభావం వాటిపైనా ఉందని, వాటికీ జీవం ఉందని నిరూపించబడింది. అందుకే వృక్షాయుర్వేదం ఉప వేదాలలో ప్రముఖమైన ""ఆయుర్వేదం" లో ఒక భాగంగా వ్రాయబడింది.

వృక్షాయుర్వేదం వృక్షాల ఆరోగ్యానికి సంబంధించి నది. ఈ చరాచర జగత్తులో వృక్షాల ఆరోగ్యంపైనే సమస్త జీవరాసుల ఆరోగ్యం ఆధారపడి ఉందని అందరూ గమనించాలి. ఈ వృక్షారోగ్య సంగ్రహం 'భీమపాల నంపతి' దగ్గర వైద్యవిద్యా విద్వాంసునిగా వున్న 'సురపాలుని'చే రచించబడిందని (సరైన కాలం నిర్దిష్టంగా చెప్పలేం) లండన్‌లోని బ్లాడియర్ గ్రంథాలయంలో 'నాగరి లిపి'లో వున్న సంస్కృత ప్రతియొక్క ఫొటో కాపీలు దీనికి ఆధారమని చెప్పారు రచయిత. ఆ ఫొటో కాపీల ఆధారంగా రచించబడిన అనేక గ్రంథాలలో చిన్న చిన్న మార్పులు చేసి, దానికి 'పల్లెసృజన' పత్రికలో ప్రచురించిన గ్రామీణ రైతుల ఆచరించే పద్ధతులను కూడా దానిలో చేర్చి ఈ ఇ-పుస్తక రూపంలో ప్రజలకు అందజేశానని చెప్పారు రచయిత.

ఈ గ్రంథం 1. వృక్ష శాస్త్ర సంగ్రహము (తడిమేట వారి ప్రచురిణ), 2. వృక్షాయుర్వేదము (గ్లాడియర్ ఫొటో ప్రతి), 3. వృక్షాయుర్వేదము (వావిళ్ళవారి ప్రచురణ), 4. ముని భావ బోధిని (దంతులూరి వారి ప్రచురణ), 5. శివతత్వ రత్నాకరము, 6. బృహత్ సంహిత ల ఆధారంగా ఈ సంకలనం ప్రచురించటం జరిగింది. ఈ సంకలనంలో 15 అధ్యాయాలే కాక, 10 అనుబంధాలున్నాయి.

జీవ, నిర్జీవ పదార్థాలు, చెట్ల అవసరం (మహిమ), చెట్లు మానవాళికి చేసే సహాయము, పవిత్ర వృక్షాలు, మహిమ గల చెట్లు, భూమి - దాని రకాలు, లక్షణాలు, భూ వర్గీకరయ, వృక్షముల నైసర్గిక వర్గీకరణ, చెట్ల తెగలు (వానస్పతులు, ధృమాలు, లతలు, గిల్మాలు), గింజలు, కొమ్మలు, దుంపల నుండి పుట్టే చెట్ల రకాలు, విత్తనాల రకాలు, విత్తనాలు వేసే పద్ధతి, సమయం, విత్తనం నాటేటప్పుడు మనం భూమికి చేయవలసిన సంస్కరణలు, ఏ చెట్లు ఎక్కడ వేయాలి, అలంకరణ చెట్లు, చెట్లకు దోహదములు (చెట్లు పూయటానికి, కాయటానికి సహాయ పడేవి), దోహదాలు అందించటంలో స్త్రీ పురుషుల పాత్ర, ప్రభావము, చెట్లకు అందించవలసిన ఔషధాలు, రకరకాల దుంపలు, రంగురంగుల పూలు పండించే పద్ధతులు, పూల రంగులు మార్చే పద్ధతులు, పళ్లలో తీపిదనం వృద్ధి చేయటం ఎలా?, మనుషుల మాదిరే చెట్లకూ వాత పిత్త కఫ దోషాలు, వాటివలన వచ్చే రోగాలు, వాటి నివారణ మార్గాలు, చెట్లకు నీరందించే పద్ధతులు, నీటిలో దోషాలు తొలగించే పద్ధతులు, అధిక ఉత్పత్తి సాధించే మార్గాలు, సస్య జాతకం మొదలైనవి వివరింగా చెప్పబడ్డాయి. అనుబంధాలుగా ఏ నక్షత్రంలో విత్తితే ఏ ఫలితం వస్తుంది, కఠిన పదాలకి అర్థాలు, ఉద్యాన వనాల పెంపకం, వృక్షాయుర్వేదం (చెట్ల వైద్యం), వృక్షాధి ప్రతిష్ఠావిధి, స్త్రీ అగ్ని పురాణాంతర్గత వృక్షాయుర్వేదము, వృక్ష దోహద ఔషధ ప్రయోగాలు, సర్ అల్బర్ట్ హొబర్ట్స్ (ఆర్గానిక్ ఫార్మింగ్ ఆద్యుడు) వ్యాసం, పల్లెసృజన పత్రికలో ప్రచురితమైన జానపద సస్యరక్షణ పద్ధతులు, పర్యావరణ శాస్త్రానికి దోహదం చేసే వృక్షాయుర్వేదం చాలా వివరంగా పొందుపర్చబడ్డాయి. వీటితోపాటు పమ్మి సీరీస్‌లో ప్రచురితమైన పుస్తకాల పట్టిక, ఇ-పుస్తకాల పట్టి వివరాలున్నాయి.

వ్యవసాయంలో రసాయన పద్ధతుల వలన కలిగే హానిని గ్రహించిన రైతులు మెల్లగా సేంద్రియ పద్ధతుల వైపు మళ్ళుతున్న సమయంలోఈ పుస్తకం వారికి ఎంతో సహాయకారిగా ఉంటుందనటంలో ఎటువంటి సందేహం లేదు. రచయిత ఇంకొంచెం సరళమైన భాష వాడివుంటే బావుండేది.

పుస్తకం వెల : రూ. 250/-లు. వివరాలకు సంప్రదించండి :

**వైద్య పమ్మి సత్యనారాయణ శాస్త్రి,**
1, గీతా అపార్ట్‌మెంట్స్, న్యూ అయోధ్యానగర్,
విజయవాడ - 520 003.
ఫోన్ : 0866-2536642, మొబైల్ : 94411 76655.

# స్పందన

బ్రిగేడియర్ పోగుల గణేశం గారికి,

'పల్లెసృజన' రైతుకు నేస్తం, వ్యవసాయ రంగానికి చేయూత, కళలకు, నూతద ఒరవడికి, మదిలో మెదిలే సృజనలకి సానబట్టి పూర్తి రూపం తెచ్చే రూపశిల్పి ఎన్నో విధాల నూతన ఆవిష్కరణలను తెరపైకి తెస్తున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది. అంతరించిపోతున్న తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, పద్ధతులు, వ్యవసాయం, భాష, యాసలకు ఎప్పటికప్పుడు ఈ సమాజంలో ప్రాణం పోస్తూ బ్రతికిస్తున్నారు. ఇలా ఎందుకంటున్నానంటే అన్నిటికీ మూలం వ్యవసాయం. మిగతావన్నీ ఆ తర్వాత ఉద్భవించినవే. సృష్టి ఏర్పడిన తర్వాత మొదట ఆవిర్భవించింది వ్యవసాయ రంగం. అందుకు దీనిపై మీరు చూపిస్తున్న శ్రద్ధ అమోఘం. మీకు, మీ సంస్థకు శతకోటి నమస్కారములు. నేను గత కొంతకాలంగా శ్రమించి, ఇష్టపడి 'లంబాడి' (సుగాలి/బంజార) భాషకు లిపిని తయారు చేశాను. ఆ లిపిని ఎలా వెలుగులోకి తీసుకు రావాలో అర్థం కాని పరిస్థితుల్లో మిమ్మల్ని, మీ సంస్థను గురించి ఒక ఆదివారం స్పెషల్ పత్రికలో చదివి నా ఊహలకు తగిన సంస్థ 'పల్లెసృజన' అని నమ్మి మీకు తెలియజేస్తున్నాను.

అయితే నేను కనిపెట్టింవది వ్యవసాయ రంగానికి చెందినది కాదు. భాషకు సంబంధించినది. ఈ ఉత్తరం మీకే ఎందుకు వ్రాస్తున్నానంటే, నేను మీ ద్వారానే, మీ సంస్థ ద్వారానే పరిచయం కావాలి అనుకుంటున్నాను. అప్పుడే నాకు నిజమైన తృప్తి. నేరుగా నా సృజనను టీవీ వార్తా ఛానళ్ళకు పంపవచ్చు, కానీ వారు వేసే బ్రేకింగ్ న్యూస్..... ఇలాంటివాటికి నా మనసు ఇష్టపడటం లేదు.

నేను అనుకున్నది సాధించడానికి నాకు రెండు సంవత్సరాల సమయం పట్టింది. ఇప్పటికి పూర్తయింది. ఇక తెరపైకి తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైంది కాబట్టి మీకు వ్రాస్తున్నాను. ఆధ్యాత్మిక రంగానికి సంబంధించిన గ్రంథం కూడా ఒకటి 'అంతర్యామి' పేరుతో రూపొందిస్తున్నాను. ఇంకా సమాజానికి ఉపయోగపడే పుస్తకాలు, వ్యవసాయ రంగానికి సబంధించిన కొత్త ఫార్ములాలు రూపొందిస్తున్నాను. వీటన్నింటికి మీ సహాయ సహకారాలు వుండాలని కోరుకుంటూ, ఏమైనా తప్పులు, పొరపాట్లు వుంటే మన్నిస్తారని భావిస్తూ..... మీ సాహిత్యాభిమాని, రచయిత, వ్యాసకర్త, ఆధ్యాత్మిక కర్త...

**– మాద రమేష్‌నాథ్,** కేసముద్రం (స్టేషన్), వరంగల్ జిల్లా. ఫోన్ : 99512 45986

శ్రీ మాద రమేష్‌నాథ్ గారికి,

మీ అభిమానానికి కృతజ్ఞతలు. మీలాంటివారి హృదయాలలో 'పల్లెసృజన' చోటు సంపాదించుకున్నందుకు మాకు గర్వంగా వుంది. మీరు సృష్టించిన 'లంబాడి భాషకు లిపి' ఒక అద్భుతమైన కార్యం. మాకు తెలిసినంతవరకు ఈ పనిని ఎవ్వరూ సంపూర్తిగా చేయలేదు. మాపై అభిమానంతో, మామీద విశ్వాసంతో మీ అద్భుత సృష్టిని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం మాకిచ్చినందుకు అదృష్టంగా భావిస్తున్నాం. మీకు కృతజ్ఞతలు. 'పల్లెసృజన' శాయశక్తులా మీ శ్రమ వృధా కాకుండా వెలుగులోకి తీసుకు రావటానికి కృషి స్తుంది. **– ఎడిటర్**

బ్రిగేడియర్ గణేశం గారికి నమస్కారములు,

నేను వృత్తిరీత్యా ఓ రచయితను. మీ పత్రికను గత నాలుగు సంవత్సరాలుగా చదువుతున్నాను. సమయమున్నపుడు పాత పత్రికలను తిరిగి చదువుతుంటాను. ఎన్నిసార్లు చదివినా జ్ఞానార్జన జరగటమే కాని, విసుగు అనేది రాదు. 'పల్లెసృజన' కొత్త సంచిక ఎప్పుడు వస్తుందా ఎదురు చూస్తుంటాను.పత్రికలోని ఒక్కోపేజీ చదువుతున్న కొద్దీ ఉత్సుకత పెరుగుతూ వుంటుంది. నేను ఓ రచయితగా ఎన్నో పత్రికలు చూశాను. ఏ పత్రికలోనైనా ఎవరినో ఒకరిని విమర్శించడం, తిట్టడం లాంటివే తప్పకుండా వుంటాయి. కానీ నాకే ఆశ్చర్యం గొలిపేలా ఈ పత్రికలోని భాష, భావం, ఉద్దేశ్యం అద్భుతంగా ఉంది. ఇందులో మీరు ఎవరినీ విమర్శించరు, నిరాశా, నిస్ప్రహలు ఉండవు. కేవలం 'జ్ఞానం' మాత్రమే పంచేలా వున్న ఇలాంటి పత్రికను చూసి నాకు మహదానందంగా వుంది. ప్రస్తుతం నూతన పోకడలతో నడుస్తున్న ఈ కాలంలో ఇంత ప్రశాంతంగా కేవలం పదిమందికి ఉపయోపగడే జ్ఞానం మాత్రమే పంచుతున్న 'పల్లెసృజన'ను అభినందించకుండా ఉండలేకపోతున్నాను. పత్రిక ఎడిటోరియల్ సభ్యులకు నా ధన్యవాదాలు.

**– జాజి,** రచయిత, మాచర్య, గుంటూరు జిలా. ఫోన్ : 99084 11700

జాజి గారికి,

మీ అభిమానానికి కృతజ్ఞతలు. పల్లెసృజన గురించి ఒక కొత్త కోణంలో మీరు ప్రకటించిన భావాలు మాకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చాయి. మీలాంటి ప్రముఖుల మనసుల్లో ఒక స్థాయిని పొందిన 'పల్లెసృజన' ఆ స్థాయిని నిలబెట్టుకోవటానికి, మరింత పెంచడానికి శాయశక్తులా కృషి చేస్తుంది. **– ఎడిటోరియల్ సభ్యులు.**

# రైతుల కొరకు రైతులు తయారు చేసిన పనిముట్లు



## గురవయ్య గొర్రు

గుంటూరు జిల్లా గురవయ్య తయారు చేసిన మూడు రకాల పనులు చేసే ఈ 'గురవయ్య గొర్రు' జాతీయ బహుమతిని పొందింది. మొక్కజొన్నతో సహా అన్ని రకాల విత్తనాలను వేసి, వేసిన విత్తనాన్ని పూడ్చి, ఎరువులను కూడా ఒకేసారి వేయవచ్చు. దీని ప్రత్యేకత వరి కోసిన వెంటనే ఎలాంటి సేద్యం అవసరం లేకుండా వెంటనే విత్తనం వేసుకోవచ్చు. అలా చేయటం వల్ల రైతుకు ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ఇది ట్రాక్టరు అనుసంధానం.

## రమేష్ సీడర్

వరంగల్ జిల్లా రమేష్ తయారు చేసిన ఈ గొర్రు కూడా విత్తనం మందు ఒకేసారి వేస్తుంది. ప్రత్యేకంగా విత్తనం వేసే మనిషి అవసరం లేకుండా విత్తనం, ఎరువులు ఒకేసారి వేసుకోవచ్చు. ఎద్దులు లేదా మనుషుల సహాయంతో ఇది పని చేస్తుంది. సన్న, చిన్నకారు రైతులకు ఇది ఎంతో అనువైనది.





## యాదయ్య సీడ్ డ్రిల్

రంగారెడ్డి జిల్లా రైతు యాదయ్య తయారు చేసిన ఈ సీడ్ డ్రిల్ ఏ రైతైనా స్వంతంగా తయారు చేసుకోవచ్చు, లేదా క్రింద తెలిపిన కార్యాలయంలో సంప్రదించి పొందవచ్చు. వరితో సహా ఎటువంటి విత్తనాన్నయినా దీని సహాయంతో వేసుకోవచ్చు. అత్యంత చవకైన ఈ 'సీడ్ డ్రిల్' సన్నకారు రైతులకు అపూరూప కానుక.

విత్తనాలు వేసే సమయం ఆసన్నమైనందున రైతు సోదరులు ఈ పరికరాలను వినియోగించుకుని, వ్యవసాయ ఖర్చులను వీలైనంత తగ్గించుకుని లాభం పొందవలసిందిగా 'పల్లెసృజన' కోరుతోంది.

ఈ వ్యవసాయ పనిముట్ల కొరకు మీరు సంప్రదించవలసిన చిరునామా :

**క్రియేటివ్ మైండ్స్**, ఇంటి నెం. 67, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ – 500094.

**ఫోన్ : 040–27111959, మొబైల్ : 96528 01700**

PALLESRUJANA Telugu Bi-monthly 20/-    Mya - June 2015    RNI No. APTEL 12136/01/01/2011-TC

# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?

ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే














**చందా వివరాలు**

| వివరములు | వ్యక్తిగతం | సంస్థ/లైబ్రరీ |
|---|---|---|
| సంవత్సరానికి | 200/- | 800/- |
| రెండు సంవత్సరాలకి (ఒక పాత సంచిక ఉచితం) | 350/- | 1,400/- |
| మూడు సంవత్సరాలకి (రెండు పాత సంచికలు ఉచితం) | 500/- | 2,000/- |
| ఐదు సంవత్సరాలకి (నాలుగు పాత సంచికలు ఉచితం) | 800/- | 3,200/- |

పల్లెసృజన చందాదారులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. చందాదారులుగా చేరాలనుకున్నవారు ఈ క్రింది చిరునామాకు మీ యం.ఓ.లు పంపండి. మీ చిరునామా స్పష్టంగా వ్రాయటం మరవకండి.

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500 094. ఫోన్ : 040-27111959, సెల్ : 9866 00 1678
E-mail : anchor@pallesrujana.org   Visit us : www.pallesrujana.org

లేదా నేరుగా ఈ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయండి.

మీ చిరునామాను స్పష్టంగా మాకు వ్రాసి పంపండి లేదా యస్.యం.యస్. లేదా ఇ-మెయిల్ చేయండి.

**M/s Pallesrujana, Syndicate Bank, Sainikpuri, Secunderabad.**
**SB A/c No. 30232200019150, IFS Code : SYNB0003023**

Narendra Grafix, Hyd. Ph.: 81257 99904